PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 54 | విజయవాడ, మంగళవారం 24 సెప్టెంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 24 September 2024 | Rs

లెబనాన్‌పై ఇజ్రాయిల్ రాక్షసత్వం

- 300కి పైగా లక్ష్యాలపై వైమానిక దాడులు
- 274 మంది మృతి, 700మందికి పైగా గాయాలు

7



చెస్ విజేతలకు జేజేలు

8

- పురుషుల, మహిళల విభాగాల్లో స్వర్ణాలతో నయా చరిత్ర

న్యాయశాఖపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

కర్నూలులో హైకోర్టు బెంచ్‌కి ప్రతిపాదన

కేంద్రానికి పంపుతాం

జూనియర్ న్యాయవాదులకు త్వరలో రూ10 వేల గౌరవ వేతనం

న్యాయశాఖ సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి పంపుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. సోమవారం సచివాలయంలో న్యాయశాఖపై సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పామని అన్నారు. ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని అధికారులను కోరారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ కేంద్రం కోసం అకాడమీ ఏర్పాటు అంశంపైనా కసరత్తు చేయాలని సూచించారు. రాజధాని అమరావతిలో 100 ఎకరాల విస్తీర్ణంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా ఇంటర్నేషన్ లా స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. బెంగుళూరుకు చెందిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, గోవాలోని ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యుత్తమ ఇనిస్టిట్యూట్ ను అమరావతిలో ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రాసిక్యూషన్ విభాగంపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. నమోదైన కేసులు, రుజువైన నేరాల అంశంలో శిక్షపడే శాతం పెరగాలన్నారు. దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసే పద్ధతులను అవలంభించాలని ముఖ్యమంత్రి సూచించారు. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అనే నమ్మకం కలిగేలా ప్రాసిక్యూషన్ ఉండాలన్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడే విషయంలో లిటిగేషన్లు పెట్టాలే తప్ప అనవసర వివాదాలు తెచ్చేలా లిటిగేషన్ ప్రభుత్వం నుంచి ఉండకూడదని తెలిపారు. రాష్ట్రంలో న్యాయశాఖను మరింత పటిష్ట పరిచేందుకు అంతా సహకరించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ వెల్ఫేర్ శాఖా మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్, హోమ్‌శాఖ సెక్రటరి కుమార్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసం కృషి చేస్తా !

• కొత్త అధ్యక్షుడు దిసనాయకె • శ్రీలంక తొమ్మిదో అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం

• జాతినుద్దేశించి ప్రసంగం • మోడీ, జిన్‌పింగ్ సహా పలువురు అభినందనలు

కొలంబో : శ్రీలంక తొమ్మిదవ కార్యనిర్వాహక అధ్యక్షునిగా చారిత్రాత్మక విజయం సాధించిన మార్క్సిస్ట్ నేత అనుర కుమార దిసనాయకె సోమవారం పదవీ స్వీకార ప్రమాణం చేశారు. కొలంబోలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని టెలివిజన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. అనూహ్యమైన రీతిలో మార్పునకు నాంది పలుకుతూ ప్రజలిచ్చిన తీర్పుతో ఈ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. అధ్యక్ష భవన సెక్రటేరియట్‌లో దిసనాయకెతో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ప్రమాణం చేయించారు.

తన దేశం కోసం పునరుజ్జీవన ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు దిసనాయకె ప్రకటించారు. దేశంలో మార్పు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం అనంతరం దేశ ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. రాజకీయ నేతల వ్యవహార శైలి పట్ల ప్రజలకు అపోహలు వున్నందున వారి గౌరవాన్ని పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకుంటానని తెలి పారు. మన రాజకీయాలు మరింత పరిశుద్ధంగా వుం డాల్సిన అవసరం వుందన్నారు. భిన్నమైన రాజకీయ సంస్కృతిని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఆ మేరకు మార్పు తీసుకు రావడానికి తాను కట్టుబడి వున్నానని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని పొందడానికి కృషి చేస్తానని, తన ముందున్న సంక్లిష్టమైన సవాళ్ళను అర్థం చేసుకుని, ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు.

"నేనేమీ మాంత్రికుడిని కాను. ఈ దేశంలో పుట్టిన సాధారణ పౌరుడిని. నాకు కొన్ని సమర్ధతలు వున్నాయి, లోపాలు వున్నాయి. నాకు తెలిసిన విషయాలు, తెలియని అంశాలు చాలా వున్నాయి. ప్రజల ప్రతిభను, వారి నైపుణ్యాలను అత్యంత సమర్ధవంతంగా ఉపయోగించుకోవడం, ఈ దేశాన్ని ముందుకు నడిపించేందుకు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడం నా మొదటి కర్తవ్యం."అని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. 'ఈ దేశ పునరుజ్జీవన శకాన్ని ఆరంభించడంలో మీ బాధ్యతలను నెరవేర్చండి, మీ సమిష్టి కృషి, సేవల కోసం ఎదురుచూస్తున్నా" అని ఆయన ప్రజలనుద్దేశించి వ్యాఖ్యానించారు. శాంతియుతంగా అధికార బదిలీకి వీలు కల్పించినందుకు మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీలంక అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేస్తున్న మార్క్సిస్ట్ నేత అనుర కుమార దిసనాయకె

ప్రధాని గుణవర్ధనె రాజీనామా

శ్రీలంక ప్రధాని దినేష్ గుణవర్ధనె సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి ముందుగానే ఆయన రాజీనామా వెలువడింది. 2022 జులై నుండి ఆయన ఈ పదవిలో వున్నారు.

భారత్‌తో మరింత బలమైన బంధం

భారత్, శ్రీలంకల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంపైనే దృష్టి పెట్టనున్నట్లు దిసనాయకె పేర్కొన్నారు. ఆదివారం తనను అభినందించిన భారత ప్రధాని మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంచుకునే దిశగా కృషి చేస్తామన్నారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం, మొత్తంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం మరింతగా సహకరించుకునే దిశగా మనం కలిసి కృషి చేయాలని పేర్కొన్నారు. మన దేశాల మధ్య బంధాన్ని మరింత దృఢపరుచుకునే దిశగా మీ నిబద్ధతకు ధన్యవాదాలు అని వ్యాఖ్యానించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన వెంటనే దిసనాయకెకు మోడీ అభినందనలు తెలియచేశారు. పొరుగు దేశాలకు ప్రాధాన్యతనిచ్చే భారత విధానంలో శ్రీలంకకు ప్రత్యేక స్థానముందని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య బహుముఖ సహకారాన్ని మరింత పెంచుకోవాల్సి వుందని ఆకాంక్షించారు.

కలిసి పనిచేద్దాం : జిన్‌పింగ్

దిసనాయకెతో కలిసి పనిచేసేందుకు ఎదురు చూస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. దేశాధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయనకు అభినందనలు తెలియజేస్తూ సందేశం పంపారు. చైనా-శ్రీలంక దేశాల మధ్య సంబంధాల అభివృద్ధికి తాను చాలా ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. మన సాంప్రదాయ స్నేహ బంధాన్ని కొనసాగించేందుకు, పరస్పరం రాజకీయ విశ్వాసాన్ని పెంపొందించుకునేందుకు మనం కలిసి పనిచేయాలని జిన్‌పింగ్ పేర్కొన్నారు.

సిపిఎం పొలిట్‌బ్యూరో అభినందనలు

న్యూఢిల్లీ : శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన మార్క్సిస్ట్ నేత అనుర కుమార దిసనాయకెను సిపిఎం పొలిట్‌బ్యూరో అభినందించింది. పెద్ద ఎత్తున ప్రజా పోరాటాల అనంతరం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో నిర్ణయాత్మకమైన తీర్పునిచ్చిన ఓటర్లను అభినందించింది. పొలిట్‌బ్యూరో సోమవారం నాడిక్కడ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. జనతా విముక్తి పెరమునా (జెవిపి) నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) నేత అనూర దిసనాయకె దేశ 9వ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా విజయం సాధించారు. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఈ ఎన్నికల్లో వామపక్ష నేత విజయం సాధించడం చారిత్రకమైనదని పొలిట్ బ్యూరో పేర్కొంది. మైనారిటీల హక్కులకు హామీ కల్పిస్తూ, సామాజిక ఆర్థికాభివృద్ధి, పురోగతి, సంక్షేమ పంథాలో దేశానికి దిసనాయకె నాయకత్వం వహించగలరని విశ్వసిస్తున్నట్లు పేర్కొంది. ఆయన చేపట్టే కార్యక్రమాల్లో, కృషిలో విజయం సాధించాలని ఆశిస్తున్నట్లు పొలిట్‌బ్యూరో పేర్కొంది.

వెబ్‌సైట్‌లో టెట్ హాల్ టికెట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2024 హాల్ టికెట్లు ఎంవ.ఖజా.స్త్రీజ.అఆ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు విజయరామరాజు తెలిపారు. అక్టోబరు 3వ తేదీ నుంచి జరగనున్న ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4,27,300 మంది అభ్యర్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. హాల్ టికెట్లలో ఏవైనా తప్పులుంటే అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించి పరీక్ష కేంద్రం వద్ద నామినల్ రోల్స్‌లో సరిచేయించుకోవచ్చునని తెలిపారు. అక్టోబరు 11, 12 తేదీల్లో మినహా అక్టోబరు 3 నుంచి 21 వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే డైరెక్టరేట్ కమిషనరు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చునని పేర్కొన్నారు. 9398810958, 6281704160, 8121947387, 8125046997, 7995789286, 9398822554, 7995649286, 9963069286, 9398822618 నెంబర్లకు, grievencec. tet@apschooledu.in మెయిల్ ద్వారా సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు.

కౌలు రైతులకే నష్టపరిహారం

- సిఎం హామీని వెంటనే అమలు చేయండి
- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరదల్లో పంట నష్టపోయిన కౌలురైతులకే నేరుగా పరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం జరిగిన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు అధ్యక్షతన విజయవాడలోని ఎంబి విజ్ఞానకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వరద బాధిత ప్రాంతాల్లో రైతు సమస్యలపై చర్చించి తీర్మానం చేశారు. వరదలకు బాగా దెబ్బతిన్న కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్‌టిఆర్, పల్నాడు, ఏలూరు జిల్లాల్లో నూటికి 80 శాతం వరకు కౌలు రైతులే ఉన్నారని ముఖ్యమంత్రి తెలిపిన విషయాన్ని, ఆ విషయాన్ని గమనంలో ఉంచుకుని కౌలు రైతులకే నష్ట పరిహారం ఇస్తున్నట్లు చేసిన ప్రకటనను తీర్మానంలో ప్రస్తావించారు. అయితే, ఆచరణలో అందుకు విరుద్ధంగా అధికార యంత్రాంగం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. యాజమాని అనుమతి లేదని, భూముల సర్వే పూర్తి చేయలేదని, ఇ-క్రాప్ కాలేదని, ఇంతకు ముందు సిసిఆర్‌సి కార్డు లేదని ఇలా అనేక వంకలతో పంట నష్టంకోసం కౌలు రైతుల పేర్లు నమోదు చేయడం లేదని తెలిపారు. 'ఇప్పటికే రైతులు వరి పంటకు కౌలు కలుపుకొని రూ.40 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు లక్ష నుండి 3 లక్షలు వరకు పెట్టుబడి పెట్టారు. వరికి ఎకరాకు రూ.10 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.14 వేలు నష్టపరిహారం ఇస్తామని చెప్పడం చూస్తే ఖర్చు పెట్టిన దాంట్లో కనీసం సగం ఖర్చు కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదు.' అని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకే నష్టపరిహారం చెల్లించే విధంగా ఆదేశాలివ్వాలని కోరింది. ఈ సందర్భంగా తీర్మానంలో పలు డిమాండ్లను పేర్కొన్నారు. భూయజమాని సమ్మతంతో సంబంధం లేకుండా వాస్తవ సాగుదారుల పేర్లతోనే ఇ-క్రాప్ చేయాలని, వారికే నష్టపరిహారం, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, వరికి ఎకరానికి రూ. 25,000 నష్టపరిహారం ఇవ్వాలని, కంద, పసుపు తదితర వాణిజ్య పంటలకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని తీర్మానంలో మిగతా 2లో

తిరుపతి లడ్డూ వివాదంపై సుప్రీంలో పిటిషన్లు

- సిట్టింగ్ జడ్జి, లేక రిటైర్డు జడ్జితో స్వతంత్ర విచారణకు డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) భక్తులకు ఇచ్చిన శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వినియోగిస్తున్నారన్న ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితోనూ లేక రిటైర్డు జడ్జితోనూ స్వతంత్ర విచారణకు కోరుతూ సుప్రీంకోర్టులో నాలుగు పిటిషన్లు దాఖల య్యాయి. కల్తీ నెయ్యి ఆరోపణలపై నిజాలు నిగ్గు తేల్చాలని టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, బిజెపి నేత, కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్య స్వామి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిఎం చంద్రబాబు చేసిన నిరాధారమైన ఆరోపణపై విచారణకు ఆదేశించాలని సుబ్రహ్మణ్య స్వామి కోరారు. సుదర్శన్ న్యూస్ టివి ఎడిటర్ సురేష్ ఖండేరావ్ చవాంకే దాఖలు చేసిన పిటిషన్‌లో సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి లేదా రిటైర్డు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీతో విచారణ జరిపించాలని పేర్కొన్నారు. హిందూ సేన అధ్యక్షులు సుర్జిత్ సింగ్ యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌లో సిట్‌తో విచారణ జరిపిం చాలని కోరారు. లడ్డూ వ్యవహారంలో జోక్యం చేసుకో వాలని సిజెఐ చంద్రచూడ్‌కు న్యాయవాది సత్యసింగ్ లేఖ రాశారు.

సోమవారం న్యూయార్క్‌లో అబ్బాస్‌తో భేటీ అయిన మోడీ

పాలస్తీనా నేత అబ్బాస్‌తో మోడీ భేటీ

- మానవతా సాయానికి హామీ

న్యూయార్క్ : పాలస్తీనా ప్రజలకు భారత్ మద్దతు, తోడ్పాటు పూర్తి స్థాయిలో వుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. న్యూయార్క్‌లో ఆదివారం సాయంత్రం పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్‌తో మోడీ భేటీ అయ్యారు. రాబోయే 12మాసాల కాలంలో ఆక్రమిత పాలస్తీనా భూభాగాల నుండి ఖాళీ చేయాలని ఇజ్రాయిల్‌ను కోరుతూ ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. ఆ తరువాత కొద్ది రోజులకు ఈ సమావేశం చోటు చేసుకుంది. ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనాకు భారత్ మద్దతు గురించి మోడీ చర్చించారని సమావేశానంతరం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇజ్రాయిల్ పేరెత్తకుండా గాజాలో నెలకొన్న మానవతా సంక్షోభం పట్ల, మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట తరుణంలో పాలస్తీనియన్లకు తమ పూర్తి మద్దతు వుంటుందని, మానవతా సాయం కూడా అందజేస్తామని మోడీ హామీ ఇచ్చారని తెలిపింది. రెండు దేశాల ఏర్పాటు మాత్రమే ఈ సంక్షోభాన్ని పరిష్కరించగలదని మోడీ పేర్కొన్నారు.

నేపాల్, కువైట్ నేతలతో చర్చలు

నేపాల్ ప్రధాని కెపి శర్మ ఓలితో ఆదివారం మోడీ చర్చలు జరిపారు. జల విద్యుత్ సహకారం, ప్రజల మధ్య సంబంధాలు, అనుసంధానతను పెంచుకోవడం వంటి పలు అంశాలపై వారు మాట్లాడుకున్నారు. కువైట్ యువరాజు షేక్‌సబా ఖలీద్ అల్ అహ్మద్‌తో కూడా మోడీ భేటీ అయ్యారు. ఇంధన, ఆహార భద్రతా అవసరాలపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవడంపై ఉభయ పక్షాలు సంతృప్తి వ్యక్తం చేశాయి.

రెండు జీవిత కాలాల శిక్ష

- హత్య కేసులో ఏడుగురికి అనంతపురం కోర్టు సంచలన తీర్పు

ప్రజాశక్తి- అనంతపురం

అనంతపురం జిల్లా కందుకూరు గ్రామంలో 2018లో జరిగిన వైసిపి గ్రామ నాయకుడు శివారెడ్డి హత్య కేసులో కోర్టు తీర్పు వెలువడింది. ఏడుగురికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ అనంతపురం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు. పోలీసుల కథనం ప్రకారం... అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శుద్ధ నీటి కేంద్రాన్ని నిర్వహిస్తుండేవారు. ఆయన వైసిపి మద్దతుదారునిగా ఉన్నారు. 2017 అక్టోబర్ 15న కందుకూరు గ్రామంలో పీర్ల పండగ సందర్భంగా ఆయనకు, అదే గ్రామానికి చెందిన సాకే బాలకృష్ణ కుటుంబ సభ్యులకు మధ్య ఘర్షణ జరిగింది. దీంతో, శివారెడ్డికి, ఆయన తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఇరుగ్రూపుల వారు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. అనంతరం రాజీపడి లోక్‌అదాలత్‌లో కేసులు కొట్టి వేయించుకున్నారు. పీర్ల పండగ సందర్భంగా అందరిలోనూ జరిగిన ఘర్షణను బాలకృష్ణ అవమానంగా భావించారు. దీన్ని మనసులో పెట్టుకుని శివారెడ్డిపై కక్ష పెంచుకున్నారు. 2018 మార్చి 30న శివారెడ్డి తన కుమారుడు భానుప్రకాశ్‌రెడ్డితో కలిసి మోటార్ సైకిల్‌పై వస్తుండగా బాలకృష్ణ, ఆయన తమ్ముళ్లు మోటార్ సైకిళ్లతో ఢీకొట్టారు. దీంతో, భానుప్రకాశ్ రెడ్డి, శివారెడ్డి కిందపోయారు. శివారెడ్డిని బాలకృష్ణ, ఆయన తమ్ముళు వేటకొడవళ్లతో హత్య చేశారు. దీనిపై భానుప్రకాశ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఇటుకలపల్లి పోలీసులు క్రైమ్ నెంబర్ 26/2018తో ఐపిసి సెక్షన్ 147, 148, 307, 302 రీ/ష. 149 కింద కేసు నమోదు చేశారు. 12 మందిని నిందితులుగా చేర్చారు.

వారిలో ఇద్దరు మైనర్లు కావడంతో వారిపై జువెనైల్ కోర్టులో కేసు నడుస్తోంది. మిగిలిన పది మందిపై అనంతపురం జిల్లా కోర్టులో విచారణ కొనసాగింది. నేరం రుజువు కావడంతో సాకే బాలకృష్ణ, సాకే రమేష్, సాకే అశోక్, సాకే భాస్కర్, సాకే విజయ్ కుమార్, తలారి సూర్యనారాయణ, తలుపూరి మహేంద్రలకు రెండు జీవిత కాలాలు కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికీ రూ.10 వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. నేరం రుజువు కానందున మిగతా ముగ్గురిపై కేసు కొట్టివేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున రాచమల్లు హరినాథ్‌రెడ్డి వాదనలు వినిపించారు. శిక్ష పడిన ఏడుగురిలో సూర్యనారాయణ మినహా మిగతా ఆరుగురు వరసకు అన్నదమ్ములు.

'క్లేడ్ 1' మంకీపాక్స్ తొలి కేసు నమోదు

న్యూఢిల్లీ : ప్రాణాంతక మంకీపాక్స్‌కు సంబంధించి భారత్‌లో మరో కేసు నమోదైంది. 'ఆరోగ్య అత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్ 1బి' రకంగా దీన్ని గుర్తించారు. కేరళకు చెందిన యువకుడిలో గతవారం ఈ వ్యాధి నిర్ధరణ అయినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కేరళలోని మలప్పురానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తి యుఎఇ నుంచి ఇటీవల వచ్చాడు. అతడిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా క్లేడ్ 1గా నిర్ధరణ అయ్యింది. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

కోలుకున్న 'క్లేడ్ 2' బాధితుడు..

ఈ నెల 9న దేశంలో తొలి మంకీపాక్స్ కేసు నమోదైంది. విదేశాల నుంచి వచ్చిన ఓ యువకుడి నమూనాలు పరీక్షించగా.. అది పశ్చిమ ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్-2 రకంగా నిర్ధరించారు. దీని తీవ్రత తక్కువగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. దాదాపు రెండు వారాల పాటు దిల్లీలోని ఎల్ఎన్‌జెపి ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితుడు ఈ నెల 21న డిశ్చార్జి అయినట్లు అధికారులు వెల్లడించారు.

మంకీపాక్స్.. డెన్మార్క్‌లో పరిశోధన కోసం తెప్పించిన కోతుల్లో 1958లో తొలిసారి వెలుగు చూసింది. అనంతరం 1970లో మానవుల్లో గుర్తించారు.

జెత్వాని కేసులో కీలక పరిణామం

- రిమాండ్ రిపోర్ట్‌లో నిందితులుగా ముగ్గురు ఐపిఎస్‌లు
- కుక్కల విద్యాసాగర్‌కు 4వరకు రిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముంబయి సినీ నటి కాదంబరి జెత్వానీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులు పిఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్‌గున్నిలను నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో కీలక నిందితుడు ఎ1 కుక్కల విద్యాసాగర్‌ను సోమవారం తెల్లవారుజామున పోలీసులు మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పోలీసులు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో ఎ1గా కుక్కల విద్యాసాగర్‌తో పాటు సీనియర్ ఐపిఎస్ అధికారులు పిఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్నీలతో పాటు నాటి విజయవాడ సౌత్ ఎసిపి హనుమంతరావు, నాటి ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణలతో పాటు ప్రకాశం జిల్లాకు చెందిన ప్రముఖ న్యాయవాదిని, మరో డాక్యుమెంట్ రైటర్‌ను కూడా నిందితులుగా పేర్కొన్నారు. ఈ కేసులో విజయవాడ ఫోర్త్ అడిషనల్ జ్యూడిషియల్ కోర్టు విద్యాసాగర్‌ను 14 రోజుల పాటు (అక్టోబర్ 4వరకు) రిమాండ్‌కు పంపింది. విద్యాసాగర్‌ను పూర్తి స్థాయిలో విచారిస్తే మరింత సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం వుందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు కుక్కల విద్యాసాగర్‌ను విచారణ నిమిత్తం కస్టడీకి కోరనున్నట్లు తెలిసింది. నాన్ బెయిలబుల్ సెక్షన్‌ల కింద నమోదు అయిన ఈ కేసులో ముగ్గురు సీనియర్ ఐపిఎస్‌లకు ఇబ్బందులు తప్పక పోవచ్చని చర్చ నడుస్తోంది. ఇప్పటికే రిలీఫ్ కోసం కాంతిరాణా టాటా రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా మంగళవారం వరకు కాంతిరాణా టాటాపై చర్యలు తీసుకోవద్దని కోర్టు తాత్కాలిక రిలీఫ్ ఇచ్చింది. కాంతిరాణా టాటా ముందస్తు బెయిల్ పై హైకోర్టు మంగళవారం తీర్పును వెలువరించనుంది. ఈ కేసులో వున్న తీవ్రత దృష్ట్యా ముగ్గురు ఐపిఎస్ అధికారులను త్వరలో అరెస్ట్ చేసే అవకాశం ఉందని సమాచారం.

బద్లాపూర్ కేసులో నిందితుడి ఎన్‌కౌంటర్

ఠాణె : మహారాష్ట్ర ఠాణె జిల్లా బద్లాపూర్‌లో ఇటీవల ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడిన స్వీపర్ పోలీసు కాల్పుల్లో చనిపోయాడు. పోలీసుల కథనం ప్రకారం బద్లాపూర్ పాఠశాలలో చోటుచేసుకున్న అత్యాచార ఘటనకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. నిందితుడు అక్షయ్ శిందే (23)పై.. అతడి మొదటి భార్య పెట్టిన కేసులో ప్రశ్నించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తలోజా జైలుకు వెళ్లి, అక్కడి నుంచి నిందితుడిని కారులో తీసుకొని బద్లాపూర్‌కు బయలుదేరారు. ముంబ్రా బైపాస్‌కు చేరుకున్న సమయంలో కారులో ఉన్న పోలీసు అధికారి తుపాకీని లాక్కొన్న అక్షయ్.. వారిపై కాల్పులకు తెగబడ్డాడు. అప్రమత్తమైన మరో పోలీస్ అధికారి నిందితుడిపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో అక్షయ్‌తోపాటు పోలీసులు గాయపడ్డారు. తీవ్ర గాయాలపాలైన నిందితుడిని ఆసుపత్రికి తరలించగా.. మృతి చెందినట్లు నిర్ధారించారు.

సుబ్బారెడ్డికి డాక్యుమెంట్స్ ఇవ్వండి

- **విజిలెన్స్ విచారణపై కేసులో హైకోర్టు**

ప్రజాశక్తి-అమరావతి

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణను సవాల్ చేస్తూ టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ కోరుతున్న డాక్యుమెంట్స్‌లో అవసరమైన వాటిని ఆయనకు అందజేయాలని విజిలెన్స్ ఎస్‌పిని సోమవారం ఆదేశించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ జులై 2న జారీ చేసిన మెమోను సుబ్బారెడ్డికి అందచేయాలని ఆదేశించింది. తమ ఆదేశాల ప్రతిని అందుకున్న వారంలోపు ఆ డాక్యుమెంట్లను సుబ్బారెడ్డికి ఇవ్వాలంది. వాటిని అందుకున్న 3 వారాల్లోగా సుబ్బారెడ్డి విజిలెన్స్ విచారణకు వివరణ ఇవ్వాలంది. విచారణను నవంబర్ 4కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ బివి కృష్ణమోహన్ ప్రకటించారు.

నారాయణ వేసిన కేసును కొట్టేయండి

- **హైకోర్టులో జగన్ పిటిషన్‌పై విచారణ**

ప్రజాశక్తి-అమరావతి

రాజధాని భూ దందాపై సాక్షి పత్రికలో వచ్చిన కథనానికి తనను బాధ్యుడిగా చేస్తూ నాటి మున్సిపల్ మంత్రి హోదాలో పొంగూరు నారాయణ వేసిన పరువు నష్టం కేసును కొట్టేయాలని వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దాఖలు చేసిన కేసులో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రతివాదిగా ఉన్న పొంగూరు నారాయణకు నోటీసులు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలంది. విచారణను వచ్చే నెల 15కి వాయిదా వేస్తూ జస్టిస్ విఆర్ కృపాసాగర్ సోమవారం ఆదేశించారు. రాజధానిలో తెలుగుదేశం పార్టీ బడా నేతల భూదాహంపై సాక్షి పత్రిక 2016లో కథనాన్ని ప్రచురించింది. దీనిపై నారాయణ, నాటి జగతి పబ్లికేషన్స్ హోల్ టైం డైరెక్టర్ ఈశ్వర ప్రసాద్ రెడ్డి, అప్పటి ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి, వైసిపి అధ్యక్షుడు జగన్, ఎడిటర్ వి. మురళిలను ప్రతివాదులుగా చేర్చుతూ 2018లో వేసిన కేసును కొట్టేయాలని జగన్ హైకోర్టును కోరారు. జగన్ తరపున సీనియర్ న్యాయవాది ఎస్. శ్రీరామ్ వాదించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

సవరణ

ఈ నెల 22వ తేదీ ఆదివారం ప్రచురితమైన 'లాల్ సలాం' ప్రత్యేక సంచిక 10వ పేజీలో 'మార్క్సిస్టు మందారమా - చైతన్యపు సింధూరమా, అరుణతార సీతారామ్ - అందుకో లాల్ సలామ్' అన్న శీర్షికతో ప్రచురితమైన కవిత ఒంగోలుకు చెందిన ఎవి పుల్లారావు రాసినది అని చదువుకోగలరు.

తిరుపతి నాలుగు కాళ్ల మండపం వద్ద ఆందోళన చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు, కాకినాడ పోస్టాఫీసు వద్ద ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా

నినదించిన కార్మిక సంఘాలు

రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్‌డే

ప్రజాశక్తి - యంత్రాంగం

కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాలు గొంతెత్తి నినదించాయి. కార్మిక చట్టాల సవరణ, కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాయి. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పు చేయడం దుర్మార్గమని పలువురు నాయకులు పేర్కొన్నారు. వెంటనే ఈ కోడ్‌లను రద్దు చేయాలని, కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని,కనీస వేతనం, పిఎఫ్ ఇఎస్‌ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం బ్లాక్ డేగా ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, రైతు సంఘాలు ఆందోళన చేపట్టాయి. విజయవాడ లెనిన్ సెంటర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ...కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు , సమ్మె చేసే హక్కు లాంటి కార్మిక చట్టాలు 100 సంవత్సరాల క్రితమే పోరాడి సాధించుకున్నామని, కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికులకు సంఘాలు పెట్టుకునే హక్కు, కనీస వేతనాలు, సమస్యల పరిష్కారం కోసం బేరసారాలు ఆడే హక్కు లేకుండా చేసేందుకు 29 కార్మికచట్టాల్ని నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని అన్నారు. కార్మికులకు ఎటువంటి హక్కుల లేకుండా కట్టు బానిసలుగా మార్చే కుట్రకు ప్రభుత్వం పూనుకుందని అన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాద్ మాట్లాడుతూ... లేబర్‌కోడ్స్ రద్దు కోసం రాబోయే కాలంలో మరిన్ని ఐక్యపోరాలకు సిద్దం కావాలని కోరారు. రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ , మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ...ప్రజాస్వామ్య వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ , కెవిబి ప్రసాద్, డి హరినాథ్, ఐఎఫ్‌టియు నాయకులు ఎ రవిచంద్ర, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం రామకృష్ణ, ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎం వెంకటరెడ్డి, జనసాహితీ నాయకులు దివి కుమార్ తదితరులు పాల్గొన్ని మాట్లాడారు.

విశాఖ జగదాంబ జంక్షన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పు చేయడం దుర్మార్గమని ప్రధానికి రాసిన వినతి పత్రాన్ని విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి. కుమార్ అందజేశారు. అనకాపల్లి ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద నిరసన చేపట్టారు. కాకినాడ జిల్లా కాకినాడ హెడ్ పోస్టాఫీసు ఎదుట, తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శ్యామలా సెంటర్ వద్ద, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు ధర్నాలు నిర్వహించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఈ ధర్నాలో పాల్గొన్నారు. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం నుంచి నాలుగు కాళ్ల మండపం వరకూ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కడప, విజయనగరం, ఒంగోలు కలెక్టరేట్ల వద్ద, అనంతపురం ఎల్‌ఐసి కార్యాలయం వద్ద, అన్నమయ్య జిల్లా తహశీల్దార్ కార్యాలయం వద్ద, ఉమ్మడి పశ్చిమగోదావరి, శ్రీకాకుళంలో ఆందోళనలు చేశారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశం సందర్భంగా ఏచూరి చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న బివి రాఘవులు, వి శ్రీనివాసరావు, వై వెంకటేశ్వరరావు

కౌలు రైతులకే నష్టపరిహారం

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఇ-క్రాప్ చేయాలని, పంట నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని, నీటి ముంపులో పాడైపోయిన మోటార్లను ఉచితంగా రిపేర్ చేయించాలని, వరదల్లో కొట్టుకుపోయిన మోటర్లు, ఆయిల్ ఇంజన్లను ప్రభుత్వం ఉచితంగా రైతులకు ఇవ్వాలని కోరారు. రెండవ పంట వేసుకునేందుకు మినుము, మొక్కజొన్న ఇతర విత్తనాలను ఉచితంగా ఇవ్వాలని, ఉపాధి హామీ పనిదినాలు, అదనంగా నిధులు కేటాయించి కూలీల ద్వారా ఇసుక మేటవేసిన భూములను ప్రభుత్వమే బాగు చేయించాలని, కరకట్టల పనుల ద్వారా ఉపాధి కల్పించాలని పేర్కొన్నారు. అన్ని రకాల డ్వాక్రా రుణాలను రద్దు చేయాలని, ప్రతి కుటుంబానికి రూ.10 వేలు నగదు, మనిషికి 30 కిలోల ఆహార ధాన్యాలు ఉచితంగా అందించాలని కోరారు.

అమరావతిలో మళ్లీ కన్సల్టెంట్లు

- **అదనంగా ఎనిమిది సంస్థలను నియమించే అవకాశం**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నిర్మాణంలో మరలా కన్సల్టెన్సీల నియమాకం మరలా మొదలైంది. గతంలో జారీ చేసిన టెండర్లలో ఏ పని చేయాలన్నా కన్సల్టెన్సీ రిపోర్టు తప్పనిసరి అని పొందుపరిచారు.ఏ కన్సల్టెన్సీ ఏ ప్రాజెక్టును నిర్వహిస్తుందో కూడా టెండర్లలోనే పేర్కొన్నారు. మళ్లీ అదే పరిస్థితి ఏర్పడనుందని సమాచారం . 2019 నాటికి సుమారు 40కిపైగా కన్సల్టెన్సీ కంపెనీలు సిఆర్‌డిఎఓ వద్ద రిజిస్టరయి ఉన్నాయి. వాటితో పాటు కొత్తగా మరో ఎనిమిది సంస్థలను నియమించుకోవాలని సిఆర్‌డిఏ ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రజలకు అప్పగించాల్సిన భూమి వాటా, వాణిజ్య, పారిశ్రామిక, మంచినీరు, రోడ్లు ఇతర సదుపాయాలు కల్పించాల్సిన పనులనూ ఈ కన్సల్టెంట్ల పర్యవేక్షణలో చేపట్టనున్నారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులకు సంబంధించి ప్రాథమిక నివేదికలు పూర్తవుతాయి. వెంటనే టెండర్లు పిలవనున్నారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, సాంకేతిక అంచనాలు, స్కిల్ డెవలప్‌మెంట్, సమీప పట్టణాలు, నగరాల అభివృద్ధి, వాటర్ మేనేజ్‌మెంట్, పారిశ్రామికాభివృద్ధి, రవాణా, అమరావతి బ్లూఅండ్ గ్రీన్ సిటీ, న్యాయపరమైన విషయాలు, కమ్యూనికేషన్లు, టెక్నాలజీ వంటి విభాగాలకు వేర్వేరుగా కన్సలెంట్లను నియమించనున్నారు. ఉన్న కన్సల్టెంట్లన్నిటికీ కలిపి ఒక మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం సిఆర్‌డిఏలో టెండరు తయారీ, వాటిని స్వీకరించడం, అలాగే ప్రాజెక్టు, ప్లాను తయారీ, అమలు వంటి అన్ని అంశాలకూ వేర్వేరుగా కన్సల్టెన్సీలను నియమిస్తున్నారు. పనులు నిలిచిపోవడంతో గతంలో ఉన్న కొందరు కన్సల్టెంట్లు దూరమయ్యారు. మరలా వారందరినీ పిలిపిస్తున్నారు. చివరకు సిఆర్‌డిఏ కార్యాలయాలకు ట్యూబులైట్లు కొనేందుకు టెండరు పిలవాలన్నా కన్సల్టెన్సీ నుండి నివేదిక తీసుకునే విధంగా వ్యవస్థలో మార్పులు చేస్తున్నట్లు సమాచారం, కొత్తగా వస్తున్న రెండు కంపెనీలకు సిఆర్‌డిఏలో పనిచేసిన మాజీ ఉన్నతాధికారులనే హెడ్‌లుగా నియమించుకున్నట్లు తెలిసింది.

తిరుమల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే

- **ఆస్తులపై పాలకమండలి చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ**
- **డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారని, అవి నిరర్ధక ఆస్తులని, వాటిని గతంలో పాలకమండలి అమ్మే ప్రయత్నం చేసిందని అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత పాలకమండళ్లు టిటిడి ఆస్తుల విషయంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని సిఎం చంద్రబాబును కోరనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం టిటిడి ఆస్తులకు, ఆభరణాలకు రక్షణ కల్పించిందా? లేదా? అనే కోణంలో విచారణ అవసరమని పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ హయాంలోని పాలకమండలి స్వామివారి ఆస్తును పరిరక్షించడం కన్నా వాటిని అమ్మేయడానికి ఎందుకు ఉత్సాహపడింది? వారిని ఆ విధంగా నడిపించింది ఎవరు? అనే విషయాలను బయటకు తీస్తామని అన్నారు. వైసిపి హయాంలో నియమించిన పాలక మండలి తమిళనాడులో 23 ఆస్తులను వేలం ద్వారా విక్రయించాలని, ఆ ఆస్తుల విలువ రూ.23.92 కోట్లుగా లెక్క గట్టారని అన్నారు. నిరర్ధక ఆస్తుల విక్రయం ద్వారా రూ.100 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నించిందన్నారు. గుంటూరులో ఓ భవనం, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం అంబర్‌పేటకలాన్ ప్రాంతంలో స్థలం, మల్కాజ్‌గిరి ప్రాంతంలో అపార్ట్‌మెంట్ ప్లాట్, నాందేడ్, బెంగళూరులోని కొన్ని ఆస్తులు అమ్మకానికి సిద్ధం చేసిందని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వచ్చిన ఆదాయం ఎటు వెళ్లిందోననే అనుమానాలు వ్యక్తం చేశారు. ట్రస్టు ద్వారా రూ.10,500 ఇచ్చిన భక్తునికి బిల్లు మాత్రం రూ.500 ఇచ్చారన్నారు. ట్రస్టు ఏర్పాటు చేసినప్పటి నుంచి వచ్చిన ఆదాయాన్ని నాటి పాలక మండళ్లు ఎటు మళ్లించాయో కూడా విచారణ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రిని కోరామన్నారు.

నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు

- **ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5 వేలు**
- **సమీక్షలో సిఎం చంద్రబాబు**



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముస్లిం మైనార్టీ తరగతులకు అందే పథకాలను రీ స్ట్రక్చర్ చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మైనార్టీ సంక్షేమంపై సోమవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్‌బాషా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వారికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుకు సిఎం అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5 వేలు ఇస్తామన్న హామీని త్వరలో అమల్లోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ఇమామ్‌లకు ప్రభుత్వ ఖాజీలుగా నియమించాలన్నారు. మసీదుల నిర్వహణకు రూ.5 వేలు ఆర్థికసాయం, హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.లక్ష సహాయం ఇచ్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. మైనార్టీలకు శ్మశాన వాటికల స్థలం కేటాయింపు కోసం జిల్లాల కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలుపెట్టాలని సూచించారు. రెండేళ్లలో వక్ఫ్ భూముల సర్వే పూర్తి చేయాలని, వక్ఫ్ బోర్డు భూములను అభివృద్ధిపరిచేందుకు అధికారులు చేసిన ప్రతిపాదనలకు సిఎం అంగీకారం తెలిపారు. కడపలో హజ్‌హౌస్ 80 శాతం ఇప్పటికే పూర్తయ్యిందని, మిగిలిన 20 శాతం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గుంటూరులో క్రిస్టియన్ భవన్ 50 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు కూడా వేగవంతం చేయాల న్నారు. ఈ సమీక్షలో మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూఖ్ పాల్గొన్నారు.

అనర్హులు స్వచ్ఛందంగా పింఛన్లు వదులుకోవాలి : సిఎం

ప్రతి అర్హునికీ పింఛను అందాలని, అనర్హులు స్వచ్ఛందంగా తమ పింఛన్లు వదులుకోవాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తప్పుడు సర్టిఫికెట్లతో అనర్హులు పింఛను పొందితే అర్హులకు నష్టం చేసినట్లేనన్నారు. వికలాంగుల విషయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమంపై సచివాలయంలో సిఎం సమీక్ష నిర్వహించారు. తాము అధికారంలోకి రాగానే పింఛను రూ.3 వేల నుంచి ఒకేసారి రూ.6 వేలకు పెంచామన్నారు. అదే విధంగా దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.15 వేలు ప్రతినెలా పింఛను రూపంలో ఇస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను అందాల్సిందేనన్నారు. పింఛన్ల అంశంలో ప్రత్యేకంగా గ్రామ సభలు పెట్టి అర్హులకు పింఛన్లు ఇవ్వడంతోపాటు అనర్హులను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు డిజిటల్ లిటరసీ ద్వారా వారు సులభంగా సేవలు పొందే అవకాశాన్ని కల్పించాలన్నారు.

ప్రతి విద్యార్థికీ ఉద్యోగం

- **'వర్సిటీ'ల్లో అందుకు తగ్గట్లు కరిక్యులమ్ : మంత్రి లోకేష్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ఇంజినీరింగ్ కళాశాలలు, ఉన్నత విద్య పూర్తయిన ప్రతి విద్యార్థికీ ఉద్యోగం సిద్ధంగా ఉండాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అందుకు తగ్గట్లు వచ్చే విద్యాసంవత్సరం నుంచి కరిక్యులమ్‌లో మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉన్నత విద్యాశాఖ అధికారులతో ఉండవల్లిలోని తన నివాసంలో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు ఆయా కళాశాలల్లో చదువుకునేటప్పుడే ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వాలన్నారు. బయట మళ్లీ శిక్షణ తీసుకునే పరిస్థితులు ఉండకూడదని తెలిపారు. కంప్యూటర్ సైన్స్, మెకానికల్ వంటి వాటితోపాటు సివిల్స్ శిక్షణ కూడా అంతర్భాగం చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. పరిశ్రమ పెద్దలతో చర్చించి వారి అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాలని సూచించారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో రాష్ట్రానికి చెందిన యూనివర్సిటీలు వెనుకబడటంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ర్యాంకింగ్స్ మెరుగుదలకు విద్యారంగ నిపుణుల సలహాలు తీసుకోవాలని ఆదేశించారు. 2027 నాటికి మెరుగైన ర్యాంకింగ్ కోసం ప్రతి యూనివర్సిటీ లక్ష్యాన్ని నిర్దేశించాలని తెలిపారు. ఆంధ్రా, ఆచార్య నాగార్జున వర్సిటీల్లో టాప్-10లో ఉండాలన్నారు. రాష్ట్రానికి చెందిన యూనివర్సిటీల్లో విద్యనభ్యసించి కీలక స్థానాల్లో ఉన్న అల్యూమినీ ప్రముఖులతో వెబ్‌సైట్ రూపొందించి ఆయా వర్సిటీలకు బ్రాండింగ్ కల్పించాలని చెప్పారు. ఆంధ్రా యూనివర్సిటీలో చదివిన జోషి పిటిఐ ఛైర్మన్‌గా పనిచేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. 2030, 2047 నాటికి యూనివర్సిటీల్లో ప్రమాణాలు మెరుగుకు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. ఇటీవల వరదల్లో సర్టిఫికెట్లు కోల్పోయిన విద్యార్థులకు తక్షణం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో సర్టిఫికెట్లు కోసం యూనివర్సిటీలకు వెళ్లకుండా పూర్తిస్థాయిలో డిజి లాకర్స్ సిద్ధం చేయాలన్నారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ ఎఐ యూనివర్సిటీతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు. స్కిల్ సెన్సెస్ పైలట్ ప్రాజెక్టు కింద మంగళగిరి, సిఆర్‌డిఎ ప్రాంతాల్లో చేపట్టాలని నైపుణ్యాభివృద్ధి శాఖ సమీక్షలో ఆదేశించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డి గణేష్‌కుమార్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులతో పోలీసులు

వేధింపులు తాళలేక గురుకులం నుండి విద్యార్థుల పరారీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పాఠాల కంటే ధూషణలు ఎక్కువవడం, చదువు కంటే పాచి పనులు అధికంగా ఉండడం తదితర వేధింపులతో విద్యార్థులు గురుకులం నుండి పరారయ్యారు. పోలీసులు ఎట్టకేలకు వీరిని వెతికిపట్టుకుని పాఠశాలకు చేర్చారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం వంకాయలపాడు సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన ఈ ఘటనపై పోలీసుల కథనం ప్రకారం.. గురుకుల పాఠశాలలో 67 మంది పదో తరగతి విద్యార్థులుండగా, వారిలో 30 మందికిపైగా విద్యార్థులు సోమవారం పాఠశాల ప్రహరీ దూకి పారిపోయారు. ఈ విషయం తెలుసుకున్న చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బనాయుడు, యడ్లపాడు ఎస్ఐ బాలకృష్ణ తమ సిబ్బందితో గాలించి విద్యార్థులను తుమ్మలపాలెం వద్ద గుర్తించి పాఠశాలకు తీసుకెళ్లారు. విద్యార్థులు, ప్రిన్సిపాల్‌తో నరసరావుపేట డిఎస్‌పి కె.నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తాము వేధింపులు ఎదుర్కొంటున్నామని, వాటిని భరించలేకే పారిపోయామని చెప్పారు. తమ వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, ఉపాధ్యాయులు కొంతమంది ఖైనీ, గుట్కా తింటూ పాఠాలు చెబుతున్నారని తెలిపారు. తమతో మరుగుదొడ్లు కడిగిస్తున్నారని, పరిసరాలను శుభ్రం చేయిస్తున్నారని, ఆటలూ ఆడుకోనివ్వడం లేదని వాపోయారు. తల కటింగ్ చేయించి డబ్బులు వసూలు చేయిస్తున్నారన్నారు. అన్నం సరిగా పెట్టడం లేదని, ఆరోగ్యం బాగాలేదని చూడ్డానికి తమ తల్లిదండ్రులు వచ్చినా కలవనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు శిరీష్‌బాబు, అశోక్ తరచూ తిడుతున్నారని, దొంగతనాలు చేస్తున్నామని, మద్యం సేవిస్తున్నామని తమపై అబండాలు వేస్తున్నారని కన్నీరు పెట్టుకున్నారు. దీంతో, ఉపాధ్యాయులకు డిఎస్‌పి హెచ్చరికలు జారీ చేశారు. విద్యార్థులపై డిఎస్‌పికి ప్రిన్సిపల్ పలు ఫిర్యాదులు చేశారు. పదో తరగతి విద్యార్థులు కొందరు దొంగతనాలకు అలవాటు పడి తరచూ బయటకు వెళ్తున్నారని, హాస్టల్ కిటికీ అద్దాలు, మరుగుదొడ్ల తలుపులు పగలగొడుతున్నారని చెప్పారు. దీనిపై వారి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేసినా మార్పు రాలేదన్నారు. ఇకపై విద్యార్థులతో మరుగుదొడ్లు కడిగించడం, పరిసరాలు శుభ్రం చేయడం వంటి పనులు చేయించబోమని చెప్పారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందజేస్తామన్నారు. ఈ అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిస్థితులను చక్కదిద్దేందుకు కృషి చేస్తామని మీడియాకు డిఎస్‌పి తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో గురుకులాన్ని సందర్శించిన గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్ పద్మజా మాట్లాడుతూ గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయులను, సిబ్బందిని వేరే పాఠశాలకు బదిలీ చేసి కొత్త వారిని నియమిస్తామని, విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో యడ్లపాడు తహశీల్దార్ విజయశ్రీ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

వరద బాధితులపై పోలీసుల దౌర్జన్యం

బాధితులతో లాఠీలతో చెదరగొడుతున్న పోలీసులు

- **విజయవాడ కుమ్మరిపాలెంలో ఉద్రిక్తత**
- **రోడ్డుపై బైఠాయించి మహిళల నిరసన**
- **న్యాయం చేయాలని డిమాండ్**

ప్రజాశక్తి - భవానీపురం (విజయవాడ) : తమకు న్యాయం చేయాలని నిరసన తెలుపుతున్న వరద బాధితులపై పోలీసులు విరుచుకుపడ్డారు. రోడ్డుపై నుంచి పక్కకు తప్పుకోకపోతే అందరిపైనా కేసులు పెడతామని బెదిరింపులకు దిగారు. బాధితుల వివరాల మేరకు.. విజయవాడ విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటరులో 38, 39 డివిజన్లకు చెందిన వరద బాధితులు తమకు న్యాయం చేయాలని సోమవారం రోడ్డెక్కారు. తమ ప్రాంతంలో కూడా ఇళ్లలోకి వరద నీరు వచ్చిందని, చాలా నష్టపోయామని ఆందోళన చేపట్టారు. కలెక్టర్ వచ్చి పరిశీలించాలని, తమకు వరద సహాయం ఇవ్వాలని నినదించారు. వెస్ట్‌జోన్ ఎసిపి దుర్గారావు, భవానీపురం సిఐ ఉమామహేశ్వరరావు తమ సిబ్బందితో సంఘటన ప్రాంతానికి చేరుకుని వరద బాధితులను లాఠీలతో చెదరగొడుతూ బాధితులను భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు, మహిళల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. వరద బాధితుల నిరసనతో రోడ్డుకు ఇరువైపులా మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. తమ ప్రాంతం రెడ్ జోన్‌లో లేదని అధికారులు చెప్పడం సరికాదన్నారు. పశ్చిమ తహశీల్దారు ఇంతియాజ్ పాషా సంఘటనా ప్రాంతానికి చేరుకుని బాధితుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని నచ్చజెప్పటంతో ఆందోళన విరమించారు.

సిపిఎం ఖండన

వరద బాధితులపై పోలీసుల దౌర్జన్యాన్ని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, విజయవాడ పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు తీవ్రంగా ఖండించారు.

కాకినాడలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్నన విద్యార్థులు

జిఓ 77ను తక్షణమే రద్దు చేయాలి

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉన్నత విద్యకు శాపంగా మారిన జిఓ నెంబర్ 77ను తక్షణమే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో డిగ్రీ కోర్సులను అస్తవ్యస్తం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 'సాముహిక రాయబారం' పేరుతో ఆయా జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వంద రోజులు కాలంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా మంచి ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని, ఆన్ లైన్ అడ్మిషన్ ప్రక్రియను వెంటనే ఆపాలని, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని నినదించారు. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని, ఇతర విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దష్టి సారించాలని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి కలెక్టరేట్‌కు వెళ్లిన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకూ ఎస్ఎఫ్ఐ నాయకులు ర్యాలీ నిర్వహించారు.

కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదుట, ఏలూరు జిల్లా, గుంటూరు, పల్నాడు, తూర్పు గోదావరి, అనంతపురం, తిరుపతి, శ్రీకాకుళం జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.


మృతి చెందిన భార్యాభర్తలు (ఫైల్ ఫొటో)

అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

- భార్యాభర్తల మృతి

ప్రజాశక్తి-గుత్తి, అనంతపురం క్రైం

అనంతపురం నగర శివారులోని నేషనల్ పార్కు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి చెందారు. తమ కూతుళ్లు, మనవళ్లతో సంతోషంగా గడిపేందుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... అనంతపురం జిల్లా గుత్తి మండల పరిధిలోని అబ్బేదొడ్డి గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి (70), రంగమ్మ (65) దంపతులు ఆదివారం వారి కుమార్తెలను చూడడానికి అనంతపురం నగరం చిన్మయనగర్‌కు వెళ్లారు. కుమార్తెలు, మనవళ్లతో సంతోషంగా గడిపి తిరిగి సోమవారం ఉదయం ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. నేషనల్ పార్క్ వద్ద 44వ జాతీయ రహదారిపై వెళ్తుండగా పక్కనే అనంతపురం నుంచి నాగర్ కోయిల్‌కు టమోటా లోడుతో వెళ్తున్న ఐచర్ వాహనం స్పీడ్ బ్రేకర్ల వద్ద ఉన్నఫలంగా బ్రేక్ వేయడంతో అదుపు తప్పింది. ఒక్క సారిగా ఐచర్ వాహనం ద్విచక్రవాహనంపై పడింది వాహనంలో ఉన్న బరువైన టమోటా ట్రేలు మీద పడడంతో భార్యభర్తలు ఇద్దరూ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మరణించారు. పోలీసులు స్థానికుల సహకారంతో క్రేన్ ద్వారా ఐచర్ వాహనాన్ని పక్కకు తొలగించి మతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం సర్వజన ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

వరద బాధితుల సహాయం స్పెషల్ ప్యాకేజీ

- జిఓ ఎంఎస్ నెంబరు 13 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సంభవించిన వరదలు, భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి, మున్నేరు, బుడమేరుతోపాటు పలు ప్రాంతాల్లో ప్రకృతి భీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం స్పెషల్ ప్యాకేజీని ప్రకటించింది. ఇందుకు సంబంధించి రెవెన్యూ (ప్రకృతి విపత్తుల శాఖ) సోమవారం జిఓ ఎంఎస్ నెంబరు 13ను విడుదల చేసింది.

అలవెన్స్‌ల నిలిపివేతపై ఉక్కు కార్మికుల నిరసన

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

హౌస్ రెంట్ అలవెన్సు, ఎల్‌టిసి, ఎల్‌టిఎలను నిలిపివేస్తూ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్‌ను రద్దు చేయాలంటూ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన కార్మికులు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టీల్ ఇడి వర్క్స్ కార్యాలయం, స్టీల్ అడ్మిన్ బిల్డింగ్‌లోని సిఎమ్‌డి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సిఎమ్‌డి కార్యాలయ గేట్లు మూసివేసి, తాళాలు వేసి కార్మికులను అడ్డుకోవాలని పోలీసులు ప్రయత్నించారు. అయినప్పటికీ కార్మికులు వెనక్కి తగ్గలేదు. సిఎమ్‌డిని కలవడానికి అనుమతులు కావాలని పోలీసులు చెప్పగా స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ స్పందిస్తూ సిఎమ్‌డి సైతం స్టీల్‌ప్లాంట్‌లో ఒక ఉద్యోగి మాత్రమేనని, ఆయనను కలవడానికి ఎలాంటి అనుమతులూ అవసరం లేదని పేర్కొన్నారు. ఆ సమయంలో పోలీసులకు, కార్మిక సంఘాల నాయకులకూ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో సిఎమ్‌డి ఆఫీసు ముందు బైఠాయించి ఆందోళన చేస్తున్న వారితో స్టీల్ హెచ్‌ఆర్ జిఎం గాంధీ రెండు గంటలపాటు చర్చలు జరిపారు. స్టీల్ డైరెక్టర్ పర్సనల్‌ను పిలుస్తామని గాంధీ అనగా సర్క్యులర్‌పై నిర్ణయాధికారం ఆయనకు లేదని, సిఎమ్‌డితోనే తాము మాట్లాడతామని నాయకులు తేల్చి చెప్పారు. దీంతో కార్మిక నేతలతో చర్చలు జరిపేందుకు స్టీల్‌ప్లాంట్ ఇన్‌ఛార్జి సిఎమ్‌డి అరుణ్ కుమార్ బాగ్చి, హెచ్‌ఆర్ విభాగ అధికారులు ముందుకురాక తప్పలేదు. ఆ సమయంలో సర్క్యులర్‌ను రద్దు చేయాలని కార్మిక సంఘాల నేతలు పట్టుబట్టారు. యాజమాన్యంగా తాము తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించడానికి కొంత సమయం కావాలని ఇన్‌ఛార్జి సిఎమ్‌డి కోరారు. సర్క్యులర్‌ను ఉపసంహరించుకోకపోతే జరిగే పరిణామాలకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని నాయకులు హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి, హెచ్‌ఎంఎస్, జెఎంఎస్, డిఎస్ఇయు, యుఎస్ఇ, విఎస్‌ఎంఎస్, టిఎన్‌టియుసి, విఎస్ఇయు, డిఐటియు, సిఫ్‌టియుఐ సంఘాల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

స్టీల్ అడ్మిన్ బిల్డింగ్ వద్ద బైఠాయించిన కార్మికులు

కాకినాడలో అక్రమ కట్టడాల కూల్చివేత

- మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి అనుచరులవిగా ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కాకినాడ సంత చెరువు దుర్గమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో డ్రెయిన్‌పై అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ భావన ఆదేశాల మేరకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది సోమవారం తొలగించారు. భారీ పోలీసులు బందోబస్తు నడుమ క్రేన్, జెసిబిల సాయంతో మూడు షాపులను కూల్చివేశారు. ఈ నిర్మాణాలు కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులువని ప్రచారం జరుగుతుంది. కూల్చివేత సందర్భంగా కొందరు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దాంతో అధికారులకు, వారికి మధ్య కొంతసేపు వాగ్వావాదం చోటుచేసుకుంది. అక్రమ కట్టడాలు అయినందున నిబంధనల ప్రకారం కూల్చివేస్తున్నామని అధికారులు స్పష్టం చేశారు.

పోలీసుల ఆధ్వర్యంలో కూల్చివేతను నిర్వహించారు. ఈ నిర్మాణాలు వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగాయని స్థానికులు అంటున్నారు. కార్పొరేషన్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ కట్టడాలను తొలగిస్తామని కమిషనర్ తెలిపారు. జ్యోతుల మార్కెట్‌లో సుమారు 54 దుకాణాలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో సంత చెరువు వద్ద పార్క్ స్థలంలో వీటిని నిర్మించారు. అక్కడా అక్రమ నిర్మాణాలున్నాయని, వాటినీ తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమ కట్టడాలను యంత్రాలతో తొలగిస్తున్న సిబ్బంది

స్థానిక సంస్థలు బలోపేతం

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్థానిక సంస్థలను బలోపేతం చేయడంతోపాటు పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి ఇస్తున్న ప్రాధాన్యాలను స్పష్టం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. బదిలీల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంపై పవన్‌కల్యాణ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీకి రూ.4,500 కోట్లు నిధులు మంజూరయ్యాయని, వాటిని సద్వినియోగం చేయడంలో అధికార యంత్రాంగానిది కీలకపాత్ర ఉంటుందని అన్నారు.

అమెరికాలో కానూరు యువకుడి మృతి

ప్రజాశక్తి - పెరవలి(తూర్పుగోదావరి జిల్లా)

తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామనికి చెందిన యువకుడు బుధవారం గుండెపోటుతో అమెరికాలో మరణించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... కానూరుకు చెందిన చిలుకూరి శ్రీరాఘవదొర (24) అమెరికా టెక్సాస్ స్టేట్ డల్లాస్‌లో ఇటీవలే ఎంఎస్ పూర్తి చేశారు. ఉద్యోగ అన్వేషణలో భాగంగా అక్కడే స్నేహితులతో కలిసి ఉంటున్నారు.

ఈక్రమంలో బుధవారం గుండెపోటుకు గురయ్యారు. తోటి స్నేహితులు ఆస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. రాఘవదొర భౌతికకాయం మంగళవారం కానూరుకు చేరుకుంటుందని బంధువులు తెలిపారు.

2న రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహాల వద్ద ధర్నా

- ఎపి చేనేతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల పిలుపు

ప్రజాశక్తి -మంగళగిరి (గుంటూరు జిల్లా)

చేనేత పరిరక్షణకు గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహాల వద్ద ధర్నాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివ దుర్గారావు, పిల్లలమర్రి బాలకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వాలు చేనేత రంగాన్ని నిరుత్సాహపరుస్తున్నదని, పవర్‌లూమ్ రంగానికి అనేక రాయితీలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. 11 రకాల రిజర్వేషన్లు అమలు జరపాలని, 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిఒను విడుదల చేయాలని, నేతన్న నేస్తం పథకం ప్రతి చేనేత కార్మికునికి ఇవ్వాలని, చేనేతపై జిఎస్‌టి పూర్తిగా రద్దు చేయాలని, చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ, యారన్ సబ్సిడీ, త్రిప్ట్ ఫండు, రిబేటు బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. పై సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గల్లంతైన ఇద్దరు వైద్య విద్యార్థుల మృతి

- మరొకరి కోసం గాలింపు

ప్రజాశక్తి - రంపచోడవరం (అల్లూరి జిల్లా)

అల్లూరి జిల్లా మారేడుమిల్లి మండలం జలతరంగిణి జలపాతం వద్ద గల్లంతైన వారిలో ఇద్దరు వైద్య విద్యార్థుల మృతదేహాలు సోమవారం లభ్యమయ్యాయి. ఈ జలపాతం వద్ద ఆదివారం ముగ్గురు గల్లంతైన విషయం తెలిసిందే. తోటి విద్యార్థుల కథనం మేరకు..గల్లంతైన ముగ్గురి కోసం పోలీసు, రెవెన్యూ, ఫైర్ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున విజయనగరం జిల్లా బొబ్బిలి ప్రాంతానికి చెందిన సౌమ్య, డొంకినవలస గ్రామానికి చెందిన అమృత మృతదేహాలు లభ్యమయ్యాయి.

అమృత

సౌమ్య

ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రాంతానికి చెందిన హర్దీప్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. తమ పిల్లలు మృతి చెందిన విషయాన్ని మెడికల్ కళాశాల యాజమాన్యం సోమవారం వరకూ తెలియజేయకపోవడంపై విద్యార్థుల కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లలను వేరొక చోటుకు పంపిన విషయాన్ని కూడా తమకు తెలియజేయలేదని తెలిపారు. విద్యార్థుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వద్ద ఈ విషయమై వారు కళాశాల సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.

రిటైర్డు ఉద్యోగులకు ఆర్ఇఎంఎస్ స్కీమ్‌ను పునరుద్ధరించాలి

- ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసిలో రిటైర్డు అవుతున్న ఉద్యోగులకు ఆర్ఇఎంఎస్ స్కీమ్‌ను తక్షణం పునరుద్ధరించాలని ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ కోరింది. ఈ మేరకు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నర్సయ్య సోమవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. రిటైర్డు ఉద్యోగులందరికీ గత ప్రభుత్వం రద్దు చేసిన ఆర్ఇఎంఎస్‌ను పునరుద్ధరించి ఇహెచ్ఎస్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం ఆర్‌టిసి రిటైర్డు ఉద్యోగులకు 2020 నుంచి ఈ పథకాన్ని నిలిపేయడంతో దాదాపు మూడు వేల మంది రిటైర్డు ఉద్యోగులు సరైన వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు.

నష్టపరిహారం పెంచండి

- కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి హరిబాబు

ప్రజాశక్తి-భట్టిప్రోలు (బాపట్ల జిల్లా)

వరదలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం పెంచాలని ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్రప్రదాన కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండల కేంద్రం భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాల్లోని పంటలను సోమవారం ఆయన పరిశీలించారు. అద్దేపల్లి గ్రామ కౌలురైతులను కలిసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ.. దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఏ మాత్రమూ సరిపోదన్నారు. మాగాణి భూములలో ఒక్కో రైతు రూ.15 నుంచి 30 వేల రూపాయలు ఇప్పటికే ఖర్చు చేశారని, కౌలు రైతులు దాదాపు రూ.40 వేల నుంచి 50 వేల వరకు ఖర్చు చేసినట్లు వివరించారు. ఇలాంటి తరుణంలో కేవలం రూ. పది వేలు మాత్రమే పరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. పసుపు, కంద రైతులు రూ. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టారని, వీరికి రూ.14 వేలు మాత్రమే పరిహారం అందిస్తామనడం సమంజసం కాదన్నారు. ఈ పంటలకు కనీసం రూ. 50 వేల నుంచి లక్ష వరకు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.సత్యనారాయణ, బి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో ఒకరు మృతి

ప్రజాశక్తి-గంపలగూడెం (ఎన్‌టిఆర్ జిల్లా):

కిడ్నీ వ్యాధితో ఒకరు మృతిచెందిన సంఘటన సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... అనుములంక గ్రామానికి చెందిన నక్కబోయిన వెంకటేశ్వర్లు (55) గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. పరిస్థితి విషమించడంతో సోమవారం విజయవాడకు తరలించారు. ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు.

వెంకటేశ్వర్లు

కల్తీ జరగలేదు

- శ్రీవారి ఆలయం ముందు భూమన ప్రమాణం

ప్రజాశక్తి - తిరుమల

'లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యిలో ఎటువంటి కల్తీ జరగలేదు' అని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఒకవేళ తాను తప్పు చేసి ఉంటే తన కుటుంబం సర్వనాశనం అవుతుంది అని తిరుమల వరాహ స్వామి ఆలయం వద్ద ప్రమాణం చేశారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతి పద్మావతిపురం నివాసం నుంచి ఆయన తిరుమలకు బయలుదేరారు. తిరుమలలోకి ప్రవేశించగానే గరుడాద్రి నగర్ కాటేజీ టోల్‌గేట్ వద్ద కరుణాకర్‌రెడ్డి కాన్వాయ్‌ను విజిలెన్స్, పోలీసు అధికారులు నిలిపివేశారు. తిరుమలలో ఎలాంటి రాజకీయ ప్రకటనలూ చేయొద్దని ముందస్తు నోటీసు అందజేసి సంతకం తీసుకున్నారు. తాను ఇక్కడికి రాజకీయాలు మాట్లాడడానికి రాలేదని ఆయన చెప్పారు. జిఎన్‌సి టోల్‌గేట్ నుంచి తన అనుచరులతో కలిసి బయలుదేరారు. వరాహస్వామి ఆలయ సమీపంలోని పుష్కరిణిలో మూడు మునకలు వేశారు. తన పదవీకాలంలోనూ, వైసిపి పాలనలోనూ ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని, ఒకవేళ అలా జరిగి ఉంటే తన కుటుంబం నాశనమైపోతుందని కర్పూర హారతిపై ప్రమాణం చేస్తూ మీడియా ఎదుట మాట్లాడారు. కరుణాకర్‌రెడ్డిని బలవంతంగా విజిలెన్స్ అధికారులు వెనక్కి తీసుకెళ్లారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారని ఐదు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

తిరుమలలో శాస్త్రోక్తంగా శాంతి హోమం

లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత పునరుద్ధరించేందుకు సోమవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు బావి చెంతగల యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాన్ని టిటిడి నిర్వహించింది. శాంతి హోమం ముగిసిన అనంతరం ఆలయం వెలుపల టిటిడి ఇఒ జె శ్యామలరావు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడారు. శ్రీవారి ఆలయంలో ఉదయం 6 నుండి 10 గంటల వరకు రుత్వికులు వాస్తు శుద్ధి, కుంభజాల సంప్రోక్షణ నిర్వహించారన్నారు. ఈ శాంతి హోమం ద్వారా యాత్రికులు లడ్డూ ప్రసాదం, నైవేద్యం నాణ్యతపై తమకున్న భయాలను, అపోహాలను పక్కన పెట్టవచ్చని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు మాట్లాడుతూ యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

పూర్ణాహుతి అనంతరం కుంభ ప్రోక్షణ నిర్వహించి విశేష నైవేద్యం సమర్పించినట్లు చెప్పారు. ఇక నుంచి లడ్డూ ప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని, అందరూ సంతోషంగా స్వీకరించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధానార్చకులు గోవిందరాజ దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, ఆగమ సలహాదారు రామకృష్ణ దీక్షితులు, సీతారామ దీక్షితులు పాల్గొన్నారు.

మార్కెట్లలో అధిక ఆశతో భారీ నష్టం

- ప్రమాదకరంగా ఎఫ్అండ్ ఓ ట్రేడింగ్
- మూడేళ్లలో రూ.1.8 లక్షల కోట్లు ఆవిరి
- ఒక్కొక్కరికి సగటున రూ.1.60 లక్షల దెబ్బ
- యువతలో పెరిగిన ట్రేడింగ్ వ్యసనం
- 7.2 శాతం మందికే లాభాలు సెబీ రిపోర్ట్‌లో వెల్లడి

ముంబయి : స్టాక్ మార్కెట్లలో అధిక ఆశలతో ట్రేడింగ్ చేస్తున్న ఇన్వెస్టర్లు భారీ నష్టాలను మూటగట్టుకుంటున్నారు. ముఖ్యంగా అధిక రిస్కు కలిగిన ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్ఒ) ట్రేడింగ్ అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ విభాగంలో కేవలం మూడేళ్లలోనే పెట్టుబడులు పెట్టిన వారిలో 1.13 కోట్ల మంది మొత్తంగా రూ.1.81 లక్షల కోట్లు పోగొట్టుకున్నారు. 2021-22 నుంచి 2023-24 మధ్య మూడేళ్ల కాలంలో సగటున ఇన్వెస్టర్ రూ.1.60 లక్షలు పోగొట్టుకున్నారని సెబీ సోమవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. టాప్ 15 బోకర్ల సమాచారం ఆధారంగా సెబీ ఈ రిపోర్ట్‌ను తయారు చేసింది. ఇది మొత్తం రిటైలర్లలో దాదాపు 90 శాతం. ఆ వివరాలు..

"వ్యకిగత కేటగిరీ ఇన్వెస్టర్లలో మూడేళ్ల కాలంలో సగటున ఒక్కో మదుపరి రూ.1.60 లక్షల నష్టాన్ని చవిచూశారు. లాభాలు ఆర్జించిన వారి సగటు విలువ రూ.3లక్షలుగా నమోదయ్యింది. గడిచిన మూడేళ్లలో 93 శాతం రిటైల్ ట్రేడర్లు (కోటి పైగా మంది) సగటున రూ.2 లక్షల నష్టాన్ని చవి చూశారు. అత్యధికంగా నష్టాలు చవి చూసిన 3.5 శాతానికి సమానమైన 4 లక్షల మంది సగటున రూ.28 లక్షలు పోగొట్టుకోవడం గమనార్హం.

గత మూడు సంవత్సరాలలో కేవలం 7.2 శాతం వ్యక్తిగత ఎఫ్అండ్ఒ ట్రేడర్స్ మాత్రమే లాభాలు ఆర్జించారు. ఈ నివేదికను జనవరి 2023లోని సెబీ రిపోర్ట్‌నకు కొనసాగింపుగా ప్రకటించింది. 2021-22లో 89శాతం వ్యక్తిగత ఈక్విటీ ఎఫ్అండ్ఒ ఇన్వెస్టర్లు నష్టాలను చవి చూశారు. ఆప్షన్స్ ట్రేడింగ్‌లో రోజులో 1 శాతం రాబడిని పొందడం సులభమని ఫిన్‌ఫ్లూయెన్సర్‌లు పేర్కొన్నప్పటికీ, సెబీ అధ్యయనం ప్రకారం కేవలం 1 శాతం మంది రిటైల్ ఇన్వెస్టర్లు మాత్రమే ఒక్క లక్ష రూపాయల పైనా లాభాలను ఆర్జించగలుగుతున్నారు.

వ్యసనంలో 75 శాతం మంది..

వరుసగా రెండేళ్లలో డెరివేటివ్ ట్రేడింగ్‌లో నష్టపోయినప్పటికీ 75 శాతం మంది ఇంకా ట్రేడింగ్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్ల పట్ల అధిక అవగాహన, సోషల్ మీడియా వేదికల్లో ఆర్థిక ప్రభావితులు (ఇన్‌ఫ్లూయెన్సర్లు) తప్పుగా అమ్మడం వంటి వాటి మధ్య ఎఫ్అండ్ఒ మార్కెట్‌లో విలువలు విపరీతంగా పెరుగుదలను చూశాయి. దలాల్ స్ట్రీట్‌లోని రిటైల్ వ్యాపారుల సంఖ్య రెండేళ్లలో దాదాపు రెండింతలు పెరిగింది. 2021-22లో 51 లక్షల రిటైల్ ఇన్వెస్టర్లకు పెరగ్గా.. 2023-24లో 96 లక్షలకు చేరింది. నిపుణుల ప్యానెల్ సిఫార్సుల ఆధారంగా.. సెబీ గత నెలలో రిటైల్ వ్యాపారులను ఎఫ్అండ్ఒ వ్యసనం నుండి రక్షించడానికి ఏడు దశల విధానంతో ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. దీనిని వారెన్ బఫెట్ "ఆర్థిక విధ్వంసక ఆయుధాలు"గా అభివర్ణించారు.

కోటీశ్వర్లకు సగటున రూ.17.2 లక్షల దెబ్బ

మూడేళ్లలో మొత్తం ఎఫ్అండ్ఒ ట్రేడర్లలో 99.4 శాతం మంది ఇన్వెస్టర్లు రూ.1 లక్షలోపు టర్నోవర్ కలిగిన వారే. వీళ్లు రూ.1,003 కోట్ల నష్టాలు చవి చూశారు. రూ.1 కోటి పైగా టర్నోవర్ కలిగిన వారు మొత్తంగా రూ.1,41,641 కోట్లు నష్టపోయారు. 2021-22లో ఎఫ్అండ్ఒ ట్రేడర్లు 42.2 లక్షల మంది ఉండగా.. 2023-24 నాటికి ఈ సంఖ్య 85.7 లక్షలకు చేరింది. సగటు లావాదేవీల సంఖ్య కూడా 27 శాతం పెరిగి ఏడాదికి 870కి చేరాయి. కాగా.. సగటు ట్రేడింగ్ విలువ 9 శాతం తగ్గి రూ.13,055 నుంచి రూ.11,824కు తగ్గింది. 2023-24లో 1.6 లక్షల మంది ట్రేడర్లు రూ.10 కోట్ల పైన ఎఫ్అండ్ఒల్లో ట్రేడింగ్ చేశారు. ఇందులో 93.1 శాతం మంది నష్టాలను మూటగట్టుకున్నారు. సగటు నష్టం రూ.17.2 లక్షలుగా ఉంది." అని సెబీ రిపోర్ట్ తెలిపింది.

43 శాతానికి పెరిగిన యువత

2022-23లో ట్రేడర్లలో 30 ఏళ్ల లోపు వారు 31శాతంగా ఉండగా.. 2023-24లో 43 శాతానికి పెరిగారు. కాగా.. 2023-24లో 93 శాతం మంది యువ ట్రేడర్లు నష్టాలను చవి చూశారు. 60 ఏళ్లు దాటిని వారిలో 79 శాతం మంది నష్టాల పాలయ్యారు. రూ.5 లక్షల లోపు ఆదాయం కలిగిన వారిలో 92.2 శాతం మంది చెడు అనుభవాన్ని ఎదుర్కొన్నారు. ఎఫ్అండ్ఒలో పురుష ట్రేడర్లు 91.9 శాతం మంది నష్టాలను చవి చూడగా.. మహిళల్లో 86.3 శాతం మంది నష్టాలను ఎదుర్కోవడం విశేషం. 2023-24లో మహిళ ట్రేడర్లు సగటున రూ.75,973 నష్టపోగా.. పురుష ట్రేడర్లు సగటున రూ.88,804 కోల్పోయారు. ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ చాలా సున్నితమైందని.. దీని పట్ల రిటైల్ ఇన్వెస్టర్లు చాలా అప్రమత్తంగా ఉండాలిని పదే పదే నిపుణులు సూచిస్తున్నారు.

ఎమ్మెల్యే నానాజీపై కఠిన చర్యలు తీసుకోవాలి

- జూపూడి ప్రభాకర్‌రావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాకినాడలోని దళిత ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావుపై దాడికి పాల్పడ్డ జనసేనకు చెందిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీపై కఠిన చర్యలు తీసుకోవాలని వైసిపి అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్‌రావు డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక దళిత డాక్టర్‌పై బహిరంగంగా దాడికి పాల్పడితే కేసులు పెట్టి శిక్షించాల్సిన జిల్లా కలెక్టరు, ఎస్‌పి రాజీ చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణం పంతం నానాజీపై కేసు నమోదు చేయాలన్నారు. అలాగే అంబేద్కర్ ఫ్లెక్సీని ఉద్దేశపూర్వకంగా చించేసిన ఉండి ఎమ్మెల్యే రఘురామరాజుపైనా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కేసులో దళితులకు రఘురామరాజు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలుగు రాష్ట్రాలకు రూ.1 కోటి చొప్పున విరాళం : అపర్ణ కన్‌స్ట్రక్షన్స్

ప్రజాశక్తి - హైదరాబాద్ : విపత్తు నిర్వహణ కోసం తెలుగు రాష్ట్రాలకు అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ భారీ సాయాన్ని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రూ.1 కోటి చొప్పున ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2 కోట్లను అందించింది. ఇటీవల రెండు రాష్ట్రాలను ప్రభావితం చేసిన వినాశకరమైన వరదలకు ప్రతి స్పందనగా ఈ విరాళం అందించబడిందని ఆ సంస్థ ఎండి ఎస్ఎస్ రెడ్డి తెలిపారు.

APARNA
Lead the future

నథింగ్ ఉత్పత్తులపై 50 శాతం పైగా తగ్గింపు

న్యూఢిల్లీ : లండన్‌కు చెందిన టెక్ బ్రాండ్ నథింగ్ రాబోయే ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌లో తమ ఉత్పత్తులపై భారీ తగ్గింపును అందిస్తున్నట్లు తెలిపింది. పలు సిఎంఎఫ్ ఉత్పత్తులపై 50 శాతం పైగా డిస్కౌంట్‌ను పొందవచ్చని పేర్కొంది.

సెప్టెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ఈ సేల్‌లో నథింగ్ ఫోన్లు, నెక్ బ్యాంక్, వాచ్, ఇయర్ బడ్స్‌పై, చార్జర్లపై తగ్గింపు ఇస్తున్నట్లు పేర్కొంది.

లోక్‌పాల్‌కు సెబీ చీఫ్‌పై ఫిర్యాదు

న్యూఢిల్లీ : సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్ అవినీతిపై లోక్‌పాల్‌కు ఫిర్యాదు అందింది. కాగా.. ఫిర్యాదు చేసిన ఇద్దరు వ్యక్తులకు లోక్‌పాల్ శుక్రవారం పలు సూచనలు చేసింది. మాధబిపై ఆర్థిక అవకతవకలకు సంబంధించి మరింత సమాచారాన్ని కోరింది. ఆమెపై ఉన్న ఆరోపణలను స్పష్టంగా తెలపాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎఎం ఖాన్విల్కర్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల లోక్‌పాల్ బెంచ్ ఆదేశించింది. ఫిర్యాదు చేసిన వారిలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మోయిత్రా ఒక్కరు. మొయిత్రా ఫిర్యాదు ప్రాథమిక విచారణకు ఆదేశించడానికి లోక్‌పాల్‌ను ఒప్పించలేకపోయిందని బెంచ్ పేర్కొంది.



ఆదిశ్వర్ ఆటో రైడ్ పండగ ఆఫర్లు

హైదరాబాద్ : ఆదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా పండగ సీజన్ సందర్భంగా ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. క్యూజె మోటర్ రెట్రో మోడల్ ధరల్లో రూ.40,000 వరకు తగ్గింపు ఇస్తున్నట్లు పేర్కొంది. క్యూజె మోటర్ ప్రారంభ ధరను రూ.1.49 లక్షలుగా ప్రకటించింది. మోటో మోని ఎక్స్-కపె 650 మోడళ్ల ప్రారంభ ధరను రూ.5.99 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇటాలియన్ దిగ్గజం మోటో మోరి ప్రారంభ ధరను రూ.5.99 లక్షలుగా పేర్కొంది.



సంపాదకీయం

ప్రత్యామ్నాయానికి ఓటు

శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష నేత అనుర కుమార దిసనాయకె అనూహ్య విజయం హర్షణీయం. దిసనాయకె ఘన విజయం ప్రపంచ వ్యాప్తంగా వామపక్ష, అభ్యుదయ కాముకులకు ఆనందం కలిగిస్తుంది. శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాక జరిగిన ఎన్నికలు కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. జనతా విముక్తి పెరమున (జెవిపి) నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) కూటమి అభ్యర్థిగా దిసనాయకె ఎన్నికల్లో పోటీ చేశారు. కూటమిలో 27 వామపక్ష పార్టీలు, సంస్థలు, ప్రజాసంఘాలు కలిసి ఉన్నాయి. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో 70 శాతానికిపైన ఓట్లు పోలయ్యాయి. ఓట్ల లెక్కింపులో తొలిరౌండ్‌లో ఎన్‌పిపి అభ్యర్థి దిసనాయకె 42.3 శాతం ఓట్లు తెచ్చుకొని మొదటి స్థానంలో నిలవగా, ప్రతిపక్ష నేత, ఎస్‌ఎల్‌పి అభ్యర్థి సాజిత్ ప్రేమదాస 32.76 శాతం ఓట్లు తెచ్చుకొని రెండవ స్థానంలో, ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె 17.27 శాతం ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు. తొలిరౌండ్‌లో 50 శాతానికి పైన ఓట్లు వచ్చిన వారు విజేత అవుతారు. ఎవ్వరికీ ఆ ఓట్లు రాకపోవడంతో రెండవ ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు చేపట్టాక దిసనాయకె అత్యధికంగా 55.89 శాతం ఓట్లు తెచ్చుకొని తిరుగులేని ఆధిక్యతలో నిలిచారు. 1982లో శ్రీలంక కొత్త రాజ్యాంగం వచ్చాక తొలిసారి రెండవ ప్రాధాన్యతా ఓట్లతో అధ్యక్షునిగా గెలుపొందింది దిసనాయకెనే.

తొలిసారి 2019 ఎన్నికల్లో ఎన్‌పిపి అభ్యర్థిగా పోటీ చేసిన దిసనాయకె 3.16 శాతం ఓట్లు మాత్రమే తెచ్చుకున్నారు. అలాంటిది ఇప్పుడు అధికారంలోకి రావడం చిన్న విషయమేమీ కాదు. గడచిన ఎనిమిది దశాబ్దాలుగా వివిధ పార్టీలను చూసిన ప్రజలు వాటి మీద విశ్వాసం కోల్పోయి ఈ తడవ వామపక్ష అభ్యర్థికి ఓట్లు వేశారు. గత ప్రభుత్వాల నిర్వాకం వలన దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం తలెత్తింది. నిరసనగా ప్రజలు, యువత రోడ్లపైకొచ్చి ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు ప్రత్యామ్నాయం కేసి ఆలోచించి వామపక్ష అభ్యర్థికి ఓట్లు వేశారని అర్థమవుతుంది. గతంలో తుపాకీ చేపట్టి విప్లవాన్ని తీసుకొచ్చేందుకు రెండుసార్లు జెవిపి విఫలయత్నం చేసింది. ఇప్పుడు బ్యాలెట్ ద్వారా అధికారం పొందింది. ఈ విజయం దాని చరిత్రలో ఒక ముఖ్య మూలమలుపు.

మార్పుకోసం ప్రజలిచ్చిన విజయంగా దిసనాయకె వాస్తవాన్ని చెప్పారు. చెల్లింపుల సంక్షోభం, అధిక ధరలు, నిరుద్యోగం, ఐఎంఎఫ్ అప్పుల నుండి శ్రీలంకను బయట పడేయడం దిసనాయకె ముందున్న తక్షణ సవాల్. అదానీ ఎనర్జీ ప్రాజెక్టు రద్దు, గత ప్రభుత్వం ఐఎంఎఫ్‌తో కుదుర్చుకున్న 290 కోట్ల డాలర్ల చెల్లింపు ఒప్పందం సమీక్ష వంటి ఎన్నో హామీలను ప్రజలకు ఇచ్చారు. వీటిని అమలు చేయాల్సి ఉంది. నరేంద్ర మోడీ, ఆయన కార్యాలయం ప్రత్యక్ష జోక్యంతో శ్రీలంక ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మరీ అదానీకి పవర్ ప్రాజెక్టు ఇప్పించారని అప్పట్లో ఆరోపణలొచ్చాయి. దిసనాయకె గెలుపు మన దేశంలో బిజెపికి, మోడీకి ఇబ్బందికరం అన్నది విశ్లేషకుల అంచనా. కమ్యూనిస్టులు, వామపక్ష శక్తుల పని అయిపోయింది, వారు కోలుకొని అధికారంలోకి వచ్చే అవకాశం లేదంటూ నిరాశలో ఉన్న వారికి శ్రీలంకలో వామపక్ష అభ్యర్థి ఎన్నిక ఉత్సాహాన్ని ఇస్తుంది. కమ్యూనిస్టుల అవసరం లేదని నిర్వచించే పెట్టుబడిదారీ మేధావులకు శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ముచ్చెమటలు పోయిస్తాయి. లాటిన్ అమెరికాలో వామపక్షాల విజయాలు, దక్షిణాఫ్రికా అధికార కూటమిలో కమ్యూనిస్టులు, నేపాల్‌లో తిరుగులేని శక్తిగా వామపక్షాలు ఉన్నాయి. ఇప్పుడు శ్రీలంక వంతు వచ్చింది. అధ్యక్ష ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఎన్‌పిపి కూటమి అత్యధిక సీట్లలో గెలిస్తేనే పూర్తి స్థాయిలో ఇబ్బందులు తొలగుతాయి. ఎన్నికల హామీలను, శ్రీలంక ఎదుర్కొంటున్న సమస్యలను దిసనాయకె సమర్ధవంతంగా ఎదుర్కొంటారని, ప్రజల సంక్షేమం కోసం పని చేస్తారని ఆశిద్దాం.

నేడు కొరటాల జయంతి

భూస్వామ్య కుటుంబంలో పుట్టి విద్యార్థి దశలోనే ఉద్యమాలు నడిపిన నేత కొరటాల సత్యనారాయణ. గుంటూరు జిల్లాలో రైతాంగ ఉద్యమ నాయకులుగా పేద రైతుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. నాగార్జున సాగర్ నిర్మాణానికై అనేక పోరాటాలు చేశారు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో గణనీయమైన కృషి చేశారు. చేనేత కార్మికులు కొరటాలను తమ వాడిగా చెప్పుకున్నారంటే వారి సమస్యలపై ఆయన చేసిన కృషి నిరుపమానమైనది. సమస్యలను అధ్యయనం చేయడంలో ఆయన శైలి ప్రత్యేకమైనది. ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దారు.

జననం: 24.9.1923
మరణం: 1.7.2006

ధరాభారాలపై నోరువిప్పని న.మో!

సమస్య

సత్య

తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకొనేందుకు, ఓట్ల కోసం కొన్ని రాజకీయ పార్టీలు ఎంతకైనా తెగిస్తున్న రోజులివి. మనం దిగుమతి చేసుకుంటున్న ఖాద్య తైలాలపై కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున దిగుమతి సుంకాలను విధించింది. ఇది ఈనెల 14 నుంచి అమల్లోకి వచ్చింది. ముడి (శుద్ధి చేయని) పామ్, సోయా, సన్‌ఫ్లవర్ దిగుమతి ధరలపై ఇప్పుడున్న 5.5 శాతం పన్ను మొత్తాన్ని 27.5 శాతానికి పెంచింది. వీటికి ఇప్పటికే ఉన్న సెస్‌లు అదనం. అదే శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు పువ్వు ఆయిల్ దిగుమతి చేసుకుంటే ఇప్పుడున్న 13.75 నుంచి 35.75కు పెరుగుతుంది. ఉదాహరణకు ఒక లీటరు వంద రూపాయలకు దిగుమతి చేసుకుంటే ఇప్పుడు చెల్లిస్తున్న రూ.113.75 ఇకపై రూ.135.75 అవుతుంది. ఇది మొత్తంగా ధరల పెరుగుదలకు దారి తీస్తుందని వేరే చెప్పనవరం లేదు. మన దేశం ఖాద్యతైలాల దిగుమతిలో మొదటి స్థానంలో ఉంది. ప్రపంచ దేశాలన్నీ ఏటా వంద కిలోలు దిగుమతి చేసుకుంటే మన వాటా అందులో 20 కిలోలకు పైగా ఉంది.

హర్యానాలో బాస్మతి రకం వరిని సాగు చేస్తారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పతనం అక్కడి రైతుల మీద కూడా పడింది. బాస్మతి బియ్యాన్ని టన్నుకు 1200 డాలర్లకు తగ్గకుండా ఎగుమతి చేయాలని నిర్ణయించారు. తరువాత దాన్ని 950 డాలర్లకు తగ్గించారు. పక్కనే ఉన్న పాకిస్తాన్ అంతకంటే తక్కువ ధరకే ఎగుమతి చేస్తున్నందున మన బియ్యాన్ని కొనేవారు లేకపోవటంతో మార్కెట్‌లో ధరలు పతనమయ్యాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలోని పది స్థానాల్లో బిజెపి ఐదింటిని పోగొట్టుకుంది. రైతులు ఆగ్రహంతో ఉన్నట్లు తేలటంతో ఇప్పుడు కనీస ఎగుమతి ధరల విధానాన్ని ఎత్తివేసింది. పోయిన ఖాతాదారులు తిరిగి వస్తారా, ఇది రైతులకు మేలు చేస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.అదే విధంగా మహారాష్ట్రలో కూడా బిజెపి చావుదెబ్బ తిన్నది. దానికి ఉల్లిరైతుల ఆగ్రహం కారణమని తేలింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు వినియోగదారులకు కన్నీరు తెప్పించిన ఉల్లిధరలను తగ్గించేందుకు ఎగుమతులపై ఆంక్షలు, కనీస ఎగుమతి ధర టన్నుకు 550 డాలర్లు ఉండాలని నిర్ణయించింది. ఇప్పుడు వాటిని రద్దు చేసింది. దీని ప్రభావం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. మహారాష్ట్రలో సోయా సాగు కూడా ఎక్కువే. దానికి కేంద్రం నిర్ణయించిన క్వింటాలు కనీస మద్దతు ధర రూ.4,892 కంటే మార్కెట్‌లో రూ.4,500 నుంచి 600 వరకు మాత్రమే పలుకుతోంది.

కొన్ని దేశాల్లో తలసరి వంటనూనెల వాడకం (కిలోలలో)

దేశం	2010-12	2020-22	2032
ప్రపంచం	14.36	16.00	16.60
పేద దేశాలు	07.13	06.97	07.79
భారత్	09.85	09.87	10.95
ఇండొనేషియా	05.55	10.32	12.24
లాటిన్ అమెరికా	16.95	17.61	18.18
ఐరోపా	18.55	24.10	21.73
చైనా	20.37	26.02	27.24
అమెరికా	36.63	40.26	36.76

> **ఇటు రైతులు-అటు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలనటంలో మరో మాటకు తావులేదు. అందుకు తీసుకొనే చర్యలను సమర్ధించవచ్చు. కానీ గత పది సంవత్సరాల్లో ఇలాంటి జిమ్మిక్కులు ఎన్ని చేసినా ఎవరికీ ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. మధ్యలో మార్కెటింగ్ రంగంలో ఉన్న వాణిజ్యవేత్తలకే లబ్ధి చేకూరింది. మన దేశ అవసరాలలో మూడింట రెండు వంతుల ఖాద్య తైలాలను దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటున్నాం. నూనె గింజలను ఉత్పత్తి చేసే రైతాంగానికి అవసరమైన గిట్టుబాటు ధర ఉండటం లేదు. నరేంద్ర మోడీ 2001 నుంచి 2014 వరకు గుజరాత్ సి.ఎంగా ఉన్నపుడు అక్కడ గణనీయంగా సాగు చేసే వేరుశనగ దిగుబడి పెంచేందుకు అవసరమైన వంగడాలను రూపొందించలేదు, పదేళ్లు ప్రధానిగా ఉన్నా చేసిందేమీ లేదు.**

దీంతో రైతుల్లో తలెత్తిన అసంతృప్తి అసెంబ్లీ ఎన్నికల మీద పడకుండా మోడీ సర్కార్ సోయా మీద దిగుమతి సుంకం పెంచింది.

ఇటు రైతులు-అటు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలనటంలో మరో మాటకు తావులేదు. అందుకు తీసుకొనే చర్యలను సమర్ధించవచ్చు. కానీ గత పది సంవత్సరాల్లో ఇలాంటి జిమ్మిక్కులు ఎన్ని చేసినా ఎవరికీ ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. మధ్యలో మార్కెటింగ్ రంగంలో ఉన్న వాణిజ్యవేత్తలకే లబ్ధి చేకూరింది. మన దేశ అవసరాలలో మూడింట రెండు వంతుల ఖాద్య తైలాలను దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటున్నాం. నూనె గింజలను ఉత్పత్తి చేసే రైతాంగానికి అవసరమైన గిట్టుబాటు ధర ఉండటం లేదు. అనేక దేశాల్లో కూడా ఈ సమస్య ఉన్నప్పటికీ అధిక దిగుబడి వంగడాలను రూపొందించి ఉత్పత్తిని గణనీయంగా పెంచారు. అది అటు రైతాంగానికి ఇటు వినియోగదారులకూ మేలు. నరేంద్ర మోడీ 2001 నుంచి 2014 వరకు గుజరాత్ సి.ఎంగా ఉన్నపుడు అక్కడ గణనీయంగా సాగు చేసే వేరుశనగ దిగుబడి పెంచేందుకు అవసరమైన వంగడాలను రూపొందించలేదు, పదేళ్లు ప్రధానిగా ఉన్నా చేసిందేమీ లేదు. 2022 గణాంకాల (అవర్ వరల్డ్ ఇన్ డాటా వెబ్‌సైట్) మేరకు అమెరికాలో హెక్టారుకు వేరుశనగ నాలుగున్నర టన్నుల దిగుబడి ఉండగా, చైనాలో 4.13 టన్నులు, అదే మన దేశంలో 1.78 టన్నులు మాత్రమే. మొత్తంగా నూనె గింజల దిగుబడి కూడా ఇదే మాదిరి ఉంది గడచిన పదకొండు సంవత్సరాల సగటు 1.22 టన్నులు మాత్రమే. ఎందుకీ దుస్థితి, దీనికి బాధ్యులెవరు? జవహర్‌లాల్ నెహ్రూయే కారణం అంటారా? నూనె గింజల సాగు గిట్టుబాటు కాని కారణంగానే రైతులు అటువైపు మొగ్గు చూపటం లేదు. పదేళ్లలో మన కరెన్సీ రూపాయి విలువ పతనం కారణంగా అధిక మొత్తాలను చెల్లించి దిగుమతి చేసుకోవటంతో వినియోగదారులకు ధరలు మండుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ సమాచారం ప్రకారం 2013-14లో దేశ అవసరాల్లో 48.1 శాతంగా ఉన్న దేశీయ ఉత్పత్తి 2022-23 నాటికి 42.92 శాతానికి పడిపోయినట్లు అంచనా. దీనికి కారకులెవరు? మెజారిటీ రాష్ట్రాలలో అధికారం మాదే, అభివృద్ధికి రెండింజన్ల పాలన కావాలని చెబుతున్న బిజెపి ఏం చెబుతుంది?

మన దేశంలో కరోనాకు ముందు ఉన్న స్థాయికి వంట నూనెల డిమాండ్ పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. అనేక దేశాలతో పోల్చితే మన వినియోగం తక్కువగా ఉన్నపుడే పరిస్థితి కొనబోతే కొరివి అమ్మబోతే అడవిగా ఉంది. అన్నిటికీ పోల్చుతున్న చైనా స్థాయికి చేరితే దిగుమతి చేసుకొనేందుకు మన దగ్గర అవసరమైన డాలర్లు ఉంటాయా? మూడు దశాబ్దాల కాలంలో వినియోగంలో పెద్ద మార్పు ఉండదనేది గత,వర్తమాన, భవిష్యత్ అంచనాలు తెలుపుతున్నాయి. ఇండొనేషియా తన అవసరాలను గమనంలో ఉంచుకొని పామ్ ఆయిల్ ఎగుమతులపై గతంలోనే కొన్ని ఆంక్షలు విధించింది. రానున్న సంవత్సరాల్లో దాని వినియోగం పెరగనుందనే అంచనాలు వాస్తవ రూపం దాల్చితే మన దిగుమతులు మరింత భారంగా మారవచ్చు. పోటీతో పాటు మన దిగుమతి అవకాశాలు తగ్గితే సోయా ఆయిల్ ఎగుమతి దేశాలు కూడా ధరలు పెంచే అవకాశాలు లేకపోలేదు. మన మొత్తం దిగుమతుల్లో పామాయిల్ వాటా 60 శాతం ఉంది.

దిగుమతి చేసుకొనే ఖాద్య తైలాల మీద పన్నులు పెంచితే చాలదా రైతులకు! నిజంగా మేలు చేయాలంటే ఇతర మార్గాలను కూడా ఆలోచించాలి. మార్చితో ముగిసిన 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2.37 లక్షల కోట్ల మేర జిఎస్‌టిని ఎగవేసినట్లు అధికార యంత్రాంగం తేల్చింది.అంతకు ముందు సంవత్సరంతో పోల్చితే ఇది రెట్టింపు. మొత్తమే కాదు కేసులు కూడా పెరిగాయి. ముంబై, పూణె, గురుగ్రామ్, ఢిల్లీ, హైదరాబాద్ కేంద్రాలుగా ఈ ఎగవేతను కనుగొన్నారు. మూడో వంతు రూ.71 వేల కోట్లు ఒక్క ముంబైలోనే ఉంది. అక్కడ రెండింజన్ల పాలనే సాగుతోంది.లావాదేవీలేమీ లేకుండానే ఇన్‌పుట్ టాక్సు క్రెడిట్ పేరుతో కొట్టేసిన మొత్తం 20 శాతం ఉంది. పన్ను ఎగవేతలను అరికట్టే పేరుతో 2017లో జిఎస్‌టిని తీసుకువచ్చారు.అంతకు ముందు ఎగవేత రూ.7,879 కోట్లు కాగా తరువాత ఇంతింతై వటుడింతై అన్నట్లుగా తాజాగా రూ. 2.37 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రతిపక్ష పార్టీల నేతలు, తమను వ్యతిరేకించేవారి మీద సిబిఐ, ఐటి, ఇడి దాడులను సాగిస్తున్న ప్రభుత్వం ఇంత మొత్తం ఎగవేస్తుంటే ఏ గుడ్డి గుర్రాలకు పళ్ల తోముతున్నట్లు? దీన్ని అరికడితే రైతాంగానికి అదనంగా చెల్లించవచ్చు, ఖాద్య తైలాల మీద దిగుమతి సుంకం విధించకపోతే వినియోగదారులనూ ఆదుకున్నట్లు అవుతుందా లేదా?

ఖాద్య తైలాల సంవత్సరం నవంబరు నుంచి అక్టోబరు వరకు ఉంటుంది.భారత సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ సమాచారం ప్రకారం 2013-14 నుంచి 2022-23తో పోల్చితే పదేళ్లలో నూనెల దిగుమతులు 116 లక్షల టన్నుల నుంచి 165 లక్షల టన్నులకు పెరిగితే మోడీ ప్రభుత్వ నిర్వాకంతో రూపాయి విలువ తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదల కారణంగా ఖర్చు రూ. 60,750 కోట్ల నుంచి రూ.1,38,424 కోట్లకు పెరిగింది. దీనికి తగ్గట్లుగా వినియోగదారుల రాబడి పెరిగిందా? పోనీ సాగు విస్తీర్ణం పెరిగిందా అంటే అదీ లేదు. 2011-12లో 263 లక్షల హెక్టార్లలో సాగు చేయగా 2022-23లో 301 అది లక్షలకు మాత్రమే చేరింది. మన అవసరాలకు ఇదేమాత్రం చాలదు.

వంటనూనెల వ్యాపారంలో అదానీ, పెట్రోలియం ఉత్పత్తులలో అంబానీ వంటి కంపెనీలు ఉండగా వాటికి లబ్ధి చేకూరే విధంగా మన ఎగుమతి-దిగుమతి విధానాలు ఉన్నాయి తప్ప రైతులు, వినియోగదారుల గురించి పట్టించుకోవడంలేదు. 1970 దశకం ప్రారంభంలో ముంబైలో చిన్నగా ప్రారంభమైన ధరల పెరుగుదల వ్యతిరేక ఆందోళన క్రమంగా గుజరాత్, బీహార్ తదితర ప్రాంతాలకు విస్తరించటం, జయప్రకాష్ నారాయణ్ రంగ ప్రవేశం, ఇందిరా గాంధీ ఎన్నికల కేసులో ఓటమి, అత్యవసర పరిస్థితి విధింపు, ఆ సమయంలోనే జనతా పార్టీ ఏర్పాటు, ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి వంటి పరిణామాలు తెలిసినవే. గతంలో లాటిన్ అమెరికా, ఇటీవల శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి చోట్ల ఏళ్ల తరబడి హృదయ సామ్రాట్టులుగా అభిమానం చూరగొన్న నాయకులనే జనం చివరికి తరిమి కొట్టటాన్ని చూశాము. భారాలు పెరిగి జీవనం దుర్భరమైతే ఎక్కడైనా అలాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దానికి మన దేశం అతీతమేమీ కాదు.

ఉపాధి కల్పన - విధాన నిర్ణేతల నిర్లక్ష్యం

సమస్య

జి. తిరుపతయ్య

నియామకాలలో జరుగుతున్న స్కాములు, రిక్రూట్‌మెంట్లలో చోటు చేసుకుంటున్న పేపర్ లీకేజీలు, పోటీ పరీక్షల కోసం నడుస్తున్న కోచింగ్ సెంటర్లలో జరుగుతున్న ప్రమాదాలు మనల్ని పట్టి పీడిస్తున్న రోగాలు కావు. అవి జబ్బు లక్షణాలు. ఉపాధి కల్పన పట్ల పరిపాలనలో జరుగుతున్న అశ్రద్ధకు అవి ఆనవాళ్లు. ఇప్పటికే నిరుద్యోగం రాచపుండై కూర్చున్నది. మరింత నిర్లక్ష్యం చేస్తే అది క్యాన్సర్‌ను మించిన మహమ్మారిగా మారుతుంది. రాజస్థాన్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ అధికారి ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుకు సంబంధించిన రాత పరీక్ష పేపర్‌ను తన కుమారుడి కోసం లీక్ చేశాడు. జార్ఖండ్‌లో 583 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులకు 4.4 లక్షల మంది అప్లయి చేశారు. ఉద్యోగాన్ని పొందడానికి 0.1 శాతం మాత్రమే అవకాశాలన్నమాట! కేవలం 10-12 రోజులు మాత్రమే వ్యవధి గలిగిన ఈ ఉద్యోగానికి సంబంధించిన వ్యాయామ పరీక్షలో పదకొండు మంది యువకులు ప్రాణాలు కోల్పోయారు. 2018లో ఉత్తరప్రదేశ్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఐదవ తరగతి విద్యార్హత నిబంధనతో వెలువడిన ఒక ప్యూన్ ఉద్యోగ నోటిఫికేషన్‌కి 3700 మంది పిహెచ్‌డి డిగ్రీ వున్న వాళ్లు అప్లయి చేశారు. ఇప్పుడు అక్కడి పరిస్థితి మరింత దయనీయంగా ఉన్నదని టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ఒక కథనాన్ని రాసింది. ఇలా అనేక ఉద్యోగాలకు మించిన అర్హతతో అభ్యర్థులు పోటీ పడటం గతంలోనూ జరిగినప్పటికీ, అది అలాగే కొనసాగడం విచారకరం.

కోవిడ్ తర్వాత ఉపాధి పని పద్ధతులలో ఏర్పడిన మార్పులు, ప్రయివేటు సెక్టార్ స్థిరమైన ఉపాధి కల్పనలకు మొహం చాటేస్తున్న పరిస్థితులలో ఇలాంటి నియామకాలన్నీ బతుకు పోరాటానికి చేసే యుద్ధాల్లా తయారయ్యాయి. గత పదిహేనేళ్ల పాటు ఎంతో ఊరించిన సాఫ్ట్‌వేర్ రంగం కారిపోయిన తేనె తుట్టెలా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాల పట్ల ఆసక్తి అభ్యర్థులకు పెరిగిపోయింది. సరళీకరణ విధానాల తర్వాత అవినీతి వ్యవస్థీకతమై పని జరగడానికి అందరినీ మేనేజ్ చేసినట్లే పరీక్షల్లో సఫలీకతం కావడానికి దొడ్డిదారులు వెతకడం చాలామందికి తప్పుగా అనిపించడం లేదు. అందుచేతనే పేపర్ లీకేజీలు, దొడ్డిదారి నియామకాలూ పెరిగిపోతున్నాయి. కేంద్రం ఒక సమగ్ర విధానానికి నీళ్లొదిలి లేటరల్ ఎంట్రీ పేరున నేరుగా ప్రధాన స్థాయిల్లో నియామకాలు చేపడుతున్నప్పుడు మిగతా వాళ్లు కూడా తాము చేసేది తప్పు కాదని భావిస్తారు. నైపుణ్యం గల అనుభవజ్ఞులను కేబినెట్ సెక్రెటరీ స్థాయిల్లో నియమించుకోవాలంటే దానికి పార్లమెంటు చట్టాల ద్వారా విధివిధానాలు రూపొందించుకుంటే ఆశ్రిత పక్షపాతానికి అవకాశముండదు, అది అందరికీ ఆదర్శమౌతుంది.

దేశ రాజధాని న్యూఢిల్లీలో రావూస్ అకాడమీలో ఐఏఎస్ కోచింగ్ తీసుకుంటున్న ముగ్గురు వరద నీరు కోచింగ్ సెంటర్ పార్కింగ్ సెల్లార్‌లోకి చేరడంతో అందులో మునిగిపోయి చనిపోయారు. దీని ద్వారా స్పష్టమవుతున్నది ఏమిటంటే? భారత విద్యా విధానం డిగ్రీ పట్టాల ద్వారా ఉద్యోగార్హతలను మాత్రమే ఇస్తుంది. దానికి కావలసిన నైపుణ్యాన్ని తమకు తామే అభ్యర్థులు వెతుక్కోవాలి, పెంచుకోవాలి. కోచింగ్ సెంటర్లన్నీ ఏ మాత్రం ప్రభుత్వ నియంత్రణ లేని కారణంగా పూర్తిగా లాభాపేక్షతో నడుస్తుండడంతో అక్కడ కూడా ప్రయోజనం పొందలేని వాళ్లు తమకు తామే భారమై వెనుదిరుగుతున్న పరిస్థితులున్నాయి. దేశంలోని మొత్తం ఉద్యోగార్థులలో 88 శాతం మందికి కావలసిన నైపుణ్యాలు లేవని యాజమాన్యాల సమాఖ్య బహిరంగంగా ప్రకటించింది. ఉద్యోగాన్ని పొంది ట్రైనింగుల్లోనే వెనుదిరుగుతున్న వారూ గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. కేంద్రం గత బడ్జెట్లో నైపుణ్యాభివద్ధి ప్రస్తావన చేసింది. దానికోసం పరిమిత సంఖ్యకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ ప్రయత్నం కొంత మందికి తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది. శాశ్వత పరిష్కారానికి, పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కాకపోయినా, ప్రయివేటు పబ్లిక్ భాగస్వామ్యంలోనైనా ఉపాధి సంసిద్ధతకు తూగే విద్యార్హతలను పెంపొందించి సంధానించే సమగ్ర మౌలిక వసతులు, యంత్రాంగం అవసరం.

> **దేశంలో ప్రతి ఐదు రోజులకు ఒక శత సహస్ర కోటీశ్వరుడు పుట్టుకొస్తున్నాడంటే దానికి వేల రెట్లు ప్రజలు పేదలుగా మారుతున్నట్టేనని గతంలోనే ఆక్స్‌ఫామ్ వంటి సంస్థలు తేల్చేశాయి. సామాన్యులు బిలియనీర్లు కావాలని కోరుకోవట్లేదుగానీ బికారులు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అయితే నిరుద్యోగ సమస్యను ముంచుకొస్తున్న ముప్పుగా భావించకపోతే మూల్యం మరీ భారమౌతుంది.**

భారతదేశంలోని మొత్తం కార్మికులలో 65 శాతం మంది 35 ఏళ్ల వయసు లోపల ఉన్నారు. ఇందులో కేవలం రెండు శాతం మాత్రమే నైపుణ్యం గల (స్కిల్డ్) వారుంటే, ప్రతి ఇద్దరిలో ఒకరు ఏ రకమైన ఉద్యోగానికీ పనికిరారు. 2030 కల్లా 90 మిలియన్ల కొత్త ఉద్యోగాలు ఏర్పడనున్నాయి. ఇందులో 70 శాతం మంది సహాయక కార్యక్రమాల్లో మాత్రమే నిమగ్నమవుతారని 'మాకెన్సీ' అనే మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ సంస్థ ఒక నివేదిక ఇచ్చింది. ఇవన్నీ రవాణా, గిడ్డంగుల నియంత్రణ, గిగ్ ఇండస్ట్రీ (స్విగ్గీ, జొమాటో, అర్బన్ క్లాప్, సహాయక) మొదలగు వాటిల్లోనే ఉండే అవకాశం ఉందని కూడా తెలిపింది. ఇవన్నీ స్థిరమైన ఉపాధి కిందకు రావు. ఆదాయ భద్రతకు కూడా నోచుకోవు. కార్పొరేట్ విద్యా విధానం అభ్యర్థుల భవిష్యత్తును "నా ఘర్‌కా నా ఘట్‌కా" చేసింది. మంచి చదువులతో ఉన్నత ఉద్యోగాలకు అర్హుల్ని చేయలేదు. స్వయం ఉపాధి చేసుకునే స్వతంత్రతనూ పొందనివ్వలేదు. వ్యాపార ధోరణి ఎక్కువైనచోట కొన్ని ర్యాంకులకే పరిమితమై మిగతా వారందరినీ పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఓ మోస్తరు నైపుణ్యాలు ఉన్న విద్యార్థులు కూడా వెనుకబడిపోతూ ఏ ఉద్యోగానికైనా సరితూగే స్కిల్ పొందలేకపోతున్నారు.

విజయవాడ నగరంపై విరుచుకుపడిన వరద విలయ తాండవాన్ని పరిశీలించడానికి వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు చేరిన విన్నపాలలో అత్యధికం "ఏదైనా స్థిరమైన ఉపాధి కల్పించండి" అని మొర పెట్టుకున్నవేనని స్వయానా వారే పత్రికా ముఖంగా తెలిపారు. స్థిరమైన ఉపాధి లేమి నేటి ప్రధాన సమస్య. దేశం మొత్తం మీద 6.5 శాతమే నిరుద్యోగమని అధికారికంగా ప్రకటించినప్పటికీ వాస్తవంలో అంతకన్నా అనేక రెట్లు ఎక్కువ. రాష్ట్రాల పరంగా చూసినప్పుడు కొన్ని ప్రధాన రాష్ట్రాలలో తప్ప అంతటా 15 నుండి 25 శాతం వరకు నిరుద్యోగం తాండవిస్తున్నది. జమ్ము కాశ్మీర్‌లో 24.8 శాతంగా ఉన్నది. మారుతున్న పరిస్థితులలో ఊడిపోతున్న ఉద్యోగాలు ఒకవైపు కలవర పెడుతుంటే ప్రభుత్వాల అనాలోచిత చర్యలు పరిస్థితిని అధ్వానపరుస్తున్నాయి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) ద్వారా ప్రతి కంపెనీ ప్రతి ఏటా తమ లాభాల్లో రెండు శాతం మేర ఖర్చు చేసి వెనుకబడిన ప్రాంతాలలో వెనుకబడిన వారికి చేయూతనిచ్చే కార్యక్రమాలను చేయాలని నిబంధన ఉన్నది. దీనికి నీళ్లొదిలి సి.ఎస్.ఆర్ నిధులను ఉపాధి కల్పనకు వినియోగించాలని కేంద్ర ప్రభుత్వమే కార్పొరేట్ కంపెనీలకు వెసులుబాటు నిచ్చింది. ఇది పూర్తిగా అనాలోచిత చర్య.

ఉపాధి కల్పన దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిది. దానిని సహాయ కార్యక్రమాల స్థాయికి దిగజార్చకూడదు. సరైన పాలసీ విధానాలను అవలంబిస్తే విరివిగా అందుబాటులో ఉన్న కార్మికులను ఉపయోగించుకొని త్వరితగతిన అభివద్ధి సాధించవచ్చు. కానీ రాజకీయ లక్ష్యాలు అధికార పీఠం కోసం మాత్రమే పరితపిస్తున్నప్పుడు ప్రజా జీవితాల్లో సహాయక కార్యక్రమాలు తప్ప దూరదష్టి గల పునాదులు నామమాత్రంగానే కనిపిస్తాయి. దేశంలో ప్రతి ఐదు రోజులకు ఒక శతసహస్ర కోటీశ్వరుడు పుట్టుకొస్తున్నాడంటే దానికి వేల రెట్లు ప్రజలు పేదలుగా మారుతున్నట్టేనని గతంలోనే ఆక్స్‌ఫామ్ వంటి సంస్థలు తేల్చేశాయి. సామాన్యులు బిలియనీర్లు కావాలని కోరుకోవట్లేదుగానీ బికారులు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అయితే నిరుద్యోగ సమస్యను ముంచుకొస్తున్న ముప్పుగా భావించకపోతే మూల్యం మరీ భారమౌతుంది.

/ వ్యాసకర్త సెల్ : 9951300016 /

కవిత్వం



నేటి సేద్యం

దశారీకి ఫలహారం
దిశను మార్చిన వైనం
సేద్యమంటే
చెమట చుక్కల్తో
పారగట్టే పొలం
ఎముకల్ని పిండి చేసి
పిచికారీ చేసే దైన్యం.

నాసిరకపు గింజ
పంటి కింద రాయి
సత్తువ లేని నేలపై
నిర్జీవపు మొక్క
కొడవలి కన్నెర్ర చేస్తే
కోతబడిన కంకి
గిట్టుబాటు
గ్రహపాటైనాక
మెట్టు దిగిన బతుకు.

సేద్యం
చేజారిన చేదోడు
చేయి తిరగని
తల రాతకు జోడు
రైతు ఆశలపై
నీళ్లు చల్లేందుకు
వెంట నడిచిన తోడు
సేద్యం చేదు సుమీ!

- నరెద్దుల రాజారెడ్డి,
సెల్ : 9666016636

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్

KVB Karur Vysya Bank Smart way to bank

హెచ్ నెం.8-74, పంచాయితీ ఆఫీస్ రోడ్, గన్నవరం, ఆంధ్రప్రదేశ్-521101

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.30.09.2024 అనగా సోమవారం సాయంత్రం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లో
48339022353	శ్రీ చెక్కా రాజశేఖర్	01	11.30
483395311424	శ్రీ వి.వెంకట లక్ష్మీ కృష్ణ కుమారి	14	204.30

తేది : 23.09.2024
ప్రదేశం : గన్నవరం

సం/- అధీకృత అధికారి
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया

ఫౌండర్స్ శాఖ, రోబర్ట్ సన్ పేట, రవీంద్రనాథ్ ఠాగూర్ రోడ్, మచిలీపట్నం -521001

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 / 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఫౌండర్స్ శాఖ, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు తేది. 23-04-2024 న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి రూ. 7,02,263.47 పై (రూపాయలు. ఏడు లక్షల రండు వేల రెండు వందల అరవై మూడు మరియు నలభై ఏడు మాత్రమే). చెల్లించవలసినదిగా ఋణగ్రహీత మరియు హామీదారులు 1)మెస్సర్. ఎ.జి. ప్లాస్టిక్స్ ప్రొ. శ్రీ చలమలశెట్టి సందీప్ తండ్రి. రామకృష్ణ డోర్ నెం. 1/27, శివ గంగ గుడి దగ్గర, కోన రోడ్, కళ్యాణ్ నగర్, మచిలీపట్నం-521001 2) శ్రీ చలమలశెట్టి సందీప్ తండ్రి. రామకృష్ణ డోర్ నెం.15-350-1, మల్లయ్య స్వీట్స్, సాయి బాబా గుడి, ఈడేపల్లి, మచిలీపట్నం-521001 3)శ్రీ చలమలశెట్టి సీతారామాంజనేయులు తండ్రి. సాంబశివరావు డోర్ నెం.9-63, వెంకటాపురం, పట్టిమెడ చిన్నాపురం, మచిలీపట్నం-521001.

సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల మరియు తనఖాదారు విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 9 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు తేది. 19-09-2024 న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఫౌండర్స్ శాఖ వారికి బకాయి మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్ధులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

చరాస్తి వివరములు: ల్యాబ్ పరికరాలు, మెషినరీ, ఫర్నీచర్ మరియు ఇతర మూవబుల్ యొక్క హైపోథెకేషన్ మరియు స్వీకరించదగిన వాటి యొక్క హైపోత్కేషన్

స్థిరాస్తి వివరములుఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, మచిలీపట్నం, చింటగుంటపాలెం, మున్సిపల్ వార్డు నెం.2లో డోర్ నెం. 2/34, 2/34-1లో యం.టి.భవనం మరియు ఎ.సి షీట్ రూఫ్డ్ ఇళ్ళు 232 చ॥గ॥ల నివాస స్థలం శ్రీ చలమలశెట్టి సీతారామాంజనేయులు తండ్రి. సాంబశివరావుకు చెందినది ఈ దిగువ హద్దులలో తూర్పు : తాడేపల్లి రామలింగేశ్వరరావు గారి స్థలం-40అ॥ దక్షిణం: బోడి గురునాథ ప్రసాద్ & సీతారామరాజు గార్ల ఇళ్ళు & స్థలం, పశ్చిమం: రోడ్డు-43.60అ॥ ఉత్తరం: గంగానమ్మ అమ్మవారి దేవాలయ స్థలం-50.3అ॥

తేది : 19-09-2024
ప్రదేశం : మచిలీపట్నం

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జెఎం ఫైనాన్సియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

JM FINANCIAL

కార్పొరేట్ గుర్తింపు నెంబరు: U67190MH2007PLC74287
రిజిస్టర్డు ఆఫీసు చిరునామా: 7వ అంతస్తు, సినెర్జీ, అప్పాసాహెబ్ మరాఠే మార్గ్, ప్రభావతి దేవి, ముంబయి-400025 T: +91 22-66303030. F: +911 22-66303223, www.jmfinancialarc.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 8(1) క్రింద)

ఏదైతే, క్రింది సంతకందారులు పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గాతెలిసినది) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదినుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తం, చెల్లింపు తేదివరకు దానిపైకాంట్రాక్చువల్ రేటుతో వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, చార్జీలను తిరిగిచెల్లించమని దిగువ రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ హామీదారులకు కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. తదుపరిగా, తేది.29 మార్చ్, 2023నాటి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ (ఇకమీదట 'అసైన్‌మెంట్ అగ్రిమెంట్'గా పేర్కొనబడును) ఆధారంగా సర్ఫేసి చట్టంలోని నియమాల క్రింద ఆరణ్య-ట్రస్టు (ఇకమీదట "జెఎంఎఫ్ఏఆర్సి"గాపేర్కొనబడును) యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహారిస్తూ మరియు జెఎం ఫైనాన్సియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారిపేరున అన్నిహక్కులు, టైటిల్ & ఇంట్రెస్ట్‌తోపాటుగా దానికోసం క్రియేట్‌చేసిన అంతర్లీన సెక్యురిటీ ఇంట్రెస్ట్‌తోకలిపి రుణగ్రహీత(లకు) సంబంధిత ఫైనాన్సియల్ అసెట్స్‌ను పిరమల్ క్యాపిటల్ &హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది) కేటాయించింది. రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందిన కారణాంగా, ఇందుమూలంగా రుణగ్రహీతల, సహ-రుణగ్రహీత, హామీదారులు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా దిగువసంతకందారులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రిందఅతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ జెఎంఎఫ్ఏఆర్సి యొక్క అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానికాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరపదలచినవారు జెఎంఎఫ్ఏఆర్సివారికి దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు చెల్లింపు తేది వరకు దానిపై వడ్డీతోసహా లోబడి ఉంటాయని తెలపడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుటకు అందుబాటులో ఉన్న సమయాన్నిబట్టి, చట్టం, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీతల, సహ-రుణగ్రహీత, హామీదారుల యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది.

క్ర.సం.	రుణగ్రహీత(ల)/ హామీదారు(ల) పేరు	సెక్యూర్డు అసెట్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	రుణగ్రహీత: దుర్గారావు బత్తుల, సహ-రుణగ్రహీత బత్తుల ఏడుకొండలు రావు, ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం.502, మణికంఠ టవర్స్,2వ లైన్, అన్నపూర్ణ నగర్, గోరంట్ల గుంటూరు, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522034. లోన్ ఖాతా నంబర్: 10600001370, బ్రాంచ్ పేరు: గుంటూరు	ఫ్లాట్ నెం.జి7, బి బ్లాక్ (లోటస్), గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.272, 273, లక్ష్మీ నిలయం, స్కైలార్క్ దగ్గర, శ్యామల నగర్, 11వ లైన్ ఎక్స్‌టెన్., గుంటూరు సిటీ, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522006.	డిమాండ్ నోటీసు తేదీ: 28.05.2024 24.05.2024 నాటికి రూ.41,02,247/- ఒప్పంద రేటుతో తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, చార్జీలుమొ॥నవి. ఎన్‌పిఏ తేదీ: 04.10.2019	18.09.2024
2	రుణగ్రహీత: రమేష్ మిట్నాల, సహ రుణగ్రహీతలు: ఆంజనేయులు మిట్నాల, రాహేలమ్మ మిట్నాల, ఇరువురి నివాసం: డోర్ నెం 10/5/27, చింతలపాటి వారి, వీడి అరుండల్‌పేట్, నరసరావు పేట, గుంటూరు గుంటూరు ఆంధ్రప్రదేశ్:-522601. లోన్ ఖాతా నంబర్: 10600001546. బ్రాంచ్ పేరు: గుంటూరు	ఇంటి అసిస్ట్ నెం.1613, డి నెం.94/డి, శారదమ్మ నగర్, హొసన్నా మందిర్ దగ్గర, ఇస్సాపాలెం గ్రామం, నర్సరావుపేట దగ్గర, నర్సరావుపేట మం, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601	డిమాండ్ నోటీసు తేదీ: 28.05.2024 24.05.2024 నాటికి రూ.15,26,500/- ఒప్పంద రేటుతో తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, చార్జీలుమొ॥నవి ఎన్‌పిఏ తేదీ: 01.06.2019	18.09.2024
3	రుణగ్రహీత: సత్యవతి గంజి, సహ రుణగ్రహీత: వెంకట సురేష్ కుమార్ గుద్దంటి, ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం.303, శ్రీవెంకటేశ్వర గ్రీన్ హోమ్స్, సైమలా నగర్, 1వ లైన్, దగ్గర, ఎన్‌సిసి ఆఫీసు, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005. లోన్ ఖాతా నంబర్: 10600001098, బ్రాంచ్ పేరు: గుంటూరు	ఫ్లాట్ నెం.205, బి-లోటస్ బ్లాక్, 2వ అంతస్తు, డి నెం.272,273, లక్ష్మీ నిలయం, స్కైలార్క్‌దగ్గర, శ్యామల నగర్, 11వ లైన్ ఎక్స్‌టెన్., గుంటూరు సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005	డిమాండ్ నోటీసు తేదీ: 28.05.2024 24.05.2024 నాటికి రూ.37,41,807/- ఒప్పంద రేటుతో తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, చార్జీలుమొ॥నవి. ఎన్‌పిఏ తేదీ: 03.02.2020	18.09.2024
4	రుణగ్రహీత: శేఖర్‌బాబు కొక్కిలగడ్డ, సహ-రుణగ్రహీత: సంజయ గీత కొక్కిలగడ్డ, ఇరువురి నివాసం:ఫ్లాట్ నెం.జి-9, కెఎన్ఆర్ ప్రైమ్ అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522501. లోన్ అకౌంట్ నంబర్: 02400006997. బ్రాంచ్ పేరు: విజయవాడ	ఫ్లాట్ నెం.306, మూడవ అంతస్తు, కెఎన్ఆర్ ప్రైమ్ మణిపాల్ హాస్పిటల్ వెనుక వైపు, పెట్రోల్ బంక్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522501.	డిమాండ్ నోటీసు తేదీ: 28.05.2024 24.05.2024 నాటికి రూ.52,38,250/- ఒప్పంద రేటుతో తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, చార్జీలుమొ॥నవి. ఎన్‌పిఏ తేదీ: 01.09.2019	19.09.2024
5	రుణగ్రహీత: వసంత లక్ష్మి అన్నపురెడ్డి, నివాసం: సి11-01, పాలం కోర్ట్, కండోమినియం, జలాన్ బెర్హాలా-50470 కెఐ, మలేషియా. సహ-రుణగ్రహీత: అన్నపురెడ్డివేమా రెడ్డి, ఫ్లాట్ నెం.507, లక్ష్మీ నివాస్, శ్యామల నగర్, 8వ లేన్, గుంటూరు, గుంటూరు జిల్లా., ఆంధ్రప్రదేశ్-522004. రుణ ఖాతా నంబర్: 10600001225, బ్రాంచ్ పేరు: గుంటూరు	ఫ్లాట్ నెం.జి1, బి-బ్లాక్ (లోటస్), గ్రౌండ్ ఫ్లోర్ డి.నెం.272, 273, లక్ష్మీ నిలయం, స్కైలార్క్ దగ్గర, శ్యామల నగర్, 11వ లైన్ ఎక్స్‌టెన్, గుంటూరు సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004.	డిమాండ్ నోటీసు తేదీ: 28.05.2024 24.05.2024 నాటికి రూ.73,62,086/- ఒప్పంద రేటుతో తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, చార్జీలుమొ॥నవి. ఖర్చులు, ఛార్జీలతో కలిపి. ఎన్‌పిఏ తేదీ: 04.10.2019	18.09.2024
6	రుణగ్రహీత: వెంకట సాంబశివ రావు తమ్మిశెట్టి, సహ-రుణగ్రహీత: సక్కు తమ్మిశెట్టి, ఇరువురి నివాసం:ఫ్లాట్ నెం.307, సాయినాథం రెసిడెన్సీ, టిటిడి రోడ్డు, శ్రీనివాస నగర్, నంద్యాల, కర్నూలు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518501. లోన్ ఖాతా నెంబరు: 10600000860, బ్రాంచ్ పేరు: గుంటూరు	ఫ్లాట్ నెం.303, మూడవ అంతస్తు, బి- బ్లాక్ లోటస్, డి నెం.272, 273, లక్ష్మీ నిలయం, స్కైలార్క్ దగ్గర, శ్యామల నగర్, 11వ లైన్ ఎక్స్‌టెన్ గుంటూరు సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.	డిమాండ్ నోటీసు తేదీ: 28.05.2024 24.05.2024 నాటికి రూ.54,46,683/- ఒప్పంద రేటుతో తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, చార్జీలుమొ॥నవి. ఖర్చులు, ఛార్జీలతో కలిపి. ఎన్‌పిఏ తేదీ: 19.10.2019	18.09.2024
7	రుణగ్రహీత: లోకేష్ పెరక, నివాసం: పి రాగతిపల్లి, గోలా రోడ్, కాజీపరా నార్త్ 24, పరగణాలు, పశ్చిమ బెంగాల్-700124. సహ-రుణగ్రహీత: చిరంజీవ రావు పెరక, డోర్ నెం 9/68-1, శ్యామలాంబ గుడి, పెదన కృష్ణ, ఆంధ్రప్రదేశ్- 520008. లోన్ ఖాతా నంబర్: 02400006669, బ్రాంచ్ పేరు: విజయవాడ	ఎఫ్ఎఫ్-2, మొదటి అంతస్తు, శివగంగా ఎన్‌క్లేవ్, ఠాగూర్‌రోడ్, యనమలకుదురు, విజయవాడ, యనమలకుదురు, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520008.	డిమాండ్ నోటీసు తేదీ: 28.05.2024 24.05.2024 నాటికి రూ.33,64,777/- ఒప్పంద రేటుతో తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, చార్జీలుమొ॥నవి. ఖర్చులు, ఛార్జీలతో కలిపి. ఎన్‌పిఏ తేదీ: 30.09.2020	19.09.2024

తేది: 24-09-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, జెఎం ఫైనాన్సియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
ఆరణ్య-ట్రస్టు యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్నది

మొరేల్స్‌ను చర్చలకు పిలిచిన ఆర్సె

- అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి మొరేల్స్‌ను అనుమతించాలంటూ భారీ మార్చ్
- నిరసనకారులపై దాడులతో ఉద్రిక్తత



లా పాజా సక్రె: అణచివేత, ఘర్షణల మధ్య బొలీవియా అధ్యక్షుడు లూయిస్ ఆర్సె, మాజీ అధ్యక్షుడు ఇవో మొరేల్స్‌ను చర్చలకు పిలిచారు. 2025 అధ్యక్ష ఎన్నికల్లో మూవ్‌మెంట్ టువార్డ్స్ సోషలిజం (ఎంఎఎస్) అభ్యర్థిగా మొరేల్స్‌ను అనుమతించాలంటూ ఆయన మద్దతుదారులు చేపట్టిన 118 మైళ్ల లాంగ్ మార్చ్ రాజధాని లాపాజాకు చేరువవుతున్న తరుణంలో అధ్యక్షుని మద్దతుదారులు, భద్రతా దళాలు నిరసనకారులపై నిర్బంధాన్ని ప్రయోగించడంతో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. చాలా చోట్ల ఆర్సె, మొరేల్స్ మద్దతు దారుల మధ్య ఘర్షణలు జరిగాయి. పరిస్థితి చేయిదాటిపోతుండడంతో అధ్యక్షుడు ఆర్సె, మాజీ అధ్యక్షుడు మొరేల్స్‌ను చర్చలకు పిలిచారు. అయితే ఈ ఆహ్వానాన్ని మొరేల్స్ తిరస్కరించినట్లు తెలిసింది. ఆదివారం మధ్యాహ్నం మాజీ బొలివేరియన్ అధ్యక్షుడి నేతృత్వంలో మార్చ్ రాజధానికి 35కి. మీ దూరంలో ఉండగానే వారిపై అధ్యక్షుడి మద్దతుదారులు, భద్రతా బలగాలు ఒక్కసారిగా విరుచుకుపడ్డాయి. అధికార వ్యామోహంతంతోనే మొరేల్స్ ఈ మార్చ్ నిర్వహిస్తున్నారని ఆర్సె ఉక్రోషం వెళ్లగక్కారు. అధిక ధరలు, ఇంధన ధరలు పెరిగిపోవడం, వంటి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడం, దేశాన్ని రక్షించుకోవడానికే ఈ మార్చ్ నిర్వహిస్తున్నామని మొరేల్స్ చెప్పారు. ఆర్సె గతంలో మొరేల్స్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 2019లో మూడవ సారి అధ్యక్షునిగా ఎన్నికైన మొరేల్స్‌ను అమెరికా ఎగదోసిన సైనిక తిరుగుబాటులో పదవీచ్యుతులయ్యారు. ఆ తరువాత ఆయన దేశం వీడి వెళ్లిపోవడం, ఏడాది తరువాత మొరేల్స్ మళ్లీ తిరిగి రావడం, ఆ ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం లేకపోవడంతో ఎంఎఎస్ తరపున ఆర్సెను మొరేల్స్ నిలబెట్టారు. ఆ విధంగా అధ్యక్ష పదవిని అధిష్ఠించిన ఆర్సె . వచ్చే ఏడాది జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో మొరేల్స్ పోటీ చేయడానికి అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. దీనిని గ్రహించిన బొలీవియా మూల వాసీ తెగల ప్రజలు తమ అభిమాన నేత మొరేల్స్‌కు మద్దతుగా పెద్దయెత్తున కదిలి వస్తుండడంతో ఆర్సె ఈ చర్చల ప్రతిపాదన ముందుకు తెచ్చారు.

బాధ్యతలు చేపడుతున్న అతిషి

ఢిల్లీ సిఎం అతిషి బాధ్యతల స్వీకరణ

- ఖాళీగానే కేజ్రీవాల్ కుర్చీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి మార్లెనా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ఆమె ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ)లో సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. పార్టీ చీఫ్ కేజ్రీవాల్ కూర్చునే సీటును ఖాళీగానే ఉంచి, ఆ పక్కనే వేరే కుర్చీలో కూర్చుని విధులు నిర్వహించారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా తాను బాధ్యతలు చేపట్టానని, 14 ఏళ్ల పాటు రాముడు అరణ్యవాసం చేసిన సమయంలో అయోధ్య పాలన సాగించినప్పుడు భరతుడి మనోగతం ఎలా ఉందో తాను కూడా అలాంటి ఫీలింగ్‌తోనే ఉన్నట్లు చెప్పారు. 'కేజ్రీవాల్ తన రాజీనామాతో రాజకీయాల్లో హుందాగా ఎలా వ్యవహరించాలనే దానికి ఉదాహరణగా నిలిచారు. ఆయన ఇమేజ్‌ను దెబ్బతీయడానికి బిజెపి చేయని ప్రయత్నం అంటూ లేదు. ఆయనపై తప్పుడు కేసులు బనాయించి ఆరు నెలల పాటు జైలులో ఉంచింది. ఫిబ్రవరి ఎన్నికల్లో తిరిగి కేజ్రీవాల్‌ను ప్రజలు గెలిపించుకుంటారని నమ్ముతున్నాను. అప్పటివరకూ ఆయన సీటు ఖాళీగానే ఉంటుంది' అని అతిషి చెప్పారు. గత మంగళవారం కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో శనివారం నాడు ఢిల్లీ కొత్త సిఎంగా అతిషి ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే.

విద్వేష వ్యాప్తే బిజెపి, ఆర్ఎస్ఎస్ అజెండా

- రాహుల్‌గాంధీ

జమ్ముకాశ్మీర్ : బిజెపి దాని సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ దేశమంతటా విద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో ఈ నెల 25న రెండోదశ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పూంచ్ జిల్లాలో సోమవారం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. 'బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు ఎక్కడికి వెళ్లినా కులాలు, ప్రాంతాలు, రాష్ట్రాలు, భాషల మధ్య విభేదాలు సృష్టించి సంఘర్షణను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. పహారీ, గుజ్జర్ వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు బిజెపి ప్రయత్నించింది. ఆ పార్టీ చేసిన ఈ ప్రాజెక్టు విఫలమైంది' అని ఆయన అన్నారు. 'అందరినీ ఏకతాటిపైకి తెచ్చి, ప్రతి ఒక్కరికీ వారి హక్కులను కల్పించేందుకు కాంగ్రెస్ ముందుకు సాగుతుంది. ప్రజలు కోరుకునేది, వారు ఏ పని చేయాలన్నా తాను పార్లమెంటులో ఎలాంటి సమస్యనైనా ప్రస్తావించేందుకు తాను సిద్ధమని, దానికి జమ్మూ కాశ్మీర్ ప్రజలు సూచనలివ్వడమే తరువాయి' అని రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభలో బలం పెరగడంతో ప్రజా వ్యతిరేక చట్టాలకు, విధానాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఐక్యంగా నిలబడుతున్నాయని చెప్పారు. కేంద్రపాలిత ప్రాంతాలను రాష్ట్రాలు, లేదా రాష్ట్రాలను కొత్త రాష్ట్రాలుగా విభజించడం జరుగుతుండగా.. ఒక్క జమ్మూ కాశ్మీర్‌నే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం చరిత్రలో ఇదే తొలిసారి అని రాహుల్ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాలల అశ్లీల చిత్రాలు చూడడం నేరమే

- డౌన్‌లోడ్ చేసి నిల్వ చేయడం కూడా...
- పోక్సో చట్టంపై సుప్రీంకోర్టు తీర్పు
- ఆర్డినెన్స్ తీసుకురావాలని పార్లమెంటుకు సూచన

న్యూఢిల్లీ : పోక్సో చట్టం ప్రకారం బాలల పోర్నోగ్రఫీ చిత్రాలు, వీడియోలు చూడడం, వాటిని డౌన్‌లోడ్ చేసి నిల్వ చేసుకోవడం నేరమని సుప్రీంకోర్టు సోమవారం కీలకమైన తీర్పు ఇచ్చింది. బాలల అశ్లీల (పోర్నోగ్రఫీ) చిత్రాలు చూసి, వాటిని డౌన్‌లోడ్ చేసుకున్నంత మాత్రాన ఆ చర్యలను నేరంగా పరిగణించలేమంటూ మద్రాస్ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య బెంచ్ తోసిపుచ్చింది. బాలలపై లైంగిక వేధింపులను నిరోధించేందుకు తీసుకొచ్చిన పోక్సో చట్టంపై సుప్రీంకోర్టు ఈ కీలక తీర్పు వెలువరించింది.

కేసు పూర్వాపరాలు

తన మొబైల్‌లో చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేసుకున్న 28 సంవత్సరాల ఎస్.హరీష్‌పై నమోదు చేసిన కేసును గతంలో మద్రాస్ హైకోర్టు కొట్టివేస్తూ అతనిపై క్రిమినల్ చర్యలను కూడా రద్దు చేసింది. పిల్లలను శిక్షించడానికి బదులు వారికి సరైన విద్యా బుద్ధులు నేర్పించేలా సమాజం పరిణతి చెందాలని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. ఈ తీర్పును 'జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. హైకోర్టు తీర్పును అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చుతూ నిందితుడిపై క్రిమినల్ చర్యలు కొనసాగించాలని ఆదేశించింది. తీర్పు విషయంలో మద్రాస్ హైకోర్టు పొరపాటు చేసిందని, అందుకే దానిని పక్కన పెట్టి ఈ వ్యవహారాన్ని తిరిగి సెషన్స్ కోర్టుకు పంపుతున్నామని తెలిపింది.

కోర్టు ఏం చెప్పిందంటే...

చిన్న పిల్లల అశ్లీల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ పరికరంలో డౌన్‌లోడ్ చేసుకుంటే అది పోక్సో చట్టంలోని సెక్షన్ 15 (3) కింద శిక్షార్హమవుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా అశ్లీల చిత్రాలు, వీడియోలను డౌన్‌లోడ్ చేసుకున్న వారు ఆ సమాచారాన్ని తెలియజేయకపోయినా లేదా తొలగించకపోయినా వారికి రూ.5 వేల రూపాయల జరిమానాతో పాటు శిక్ష కూడా పడుతుంది. ఆ సమాచారాన్ని ఇతరులకు వ్యాపింపజేస్తే (షేర్ చేస్తే) జరిమానాతో పాటు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుంది. ఒకవేళ వ్యాపార ఉద్దేశంతో పిల్లల అశ్లీల వీడియోలను డౌన్‌లోడ్ చేసి నిల్వ చేసుకుంటే ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. చేసిన నేరం కంటే దాని వెనుక ఉన్న ఉద్దేశం నేరపూరిత చర్య అవుతుందని జస్టిస్ పార్దీవాలా వ్యాఖ్యానించారు.

ఆ పదాన్ని ఉపయోగించొద్దు

'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదం స్థానంలో 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేషన్ అండ్ అబ్యూజ్ మెటీరియల్ (సిఎస్ఇఎఎం)' అనే పదాన్ని ఉపయోగించాలని, ఇందు కోసం ఆర్డినెన్స్ తీసుకురావాలని పార్లమెంటుకు సుప్రీంకోర్టు సూచించింది. ఇకపై తీర్పుల్లో, ఆదేశాలలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదాన్ని ఉపయోగించవద్దని దేశంలోని అన్ని హైకోర్టులను ఆదేశించింది. బెంచ్ తరఫున జస్టిస్ పార్దీవాలా ఈ తీర్పు రాశారు. కొన్ని ఆదేశాలు, కొన్ని సూచనలు ఉన్నాయి. వాదనలు విన్న సుప్రీంకోర్టు ఏప్రిల్ 19వ తేదీన తీర్పును రిజర్వ్ చేసి, తాజాగా వెలువరించింది.

కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పాడేరు

202306170100178 202306170100186 202306170100208 202306170100311 202306170100341 202306170100430 202306170100455
202306170100456 202306170100547 202406170100006 202406170100046 202406170100048 202406170100060 202406170100079
202406170100080 202406170100087 202406170100090 202406170100091 202406170100094 202406170100099 202406170100100
202406170100107 202406170100113 202406170100114 202406170100120 202406170100139 202406170100147 202406170100154
202406170100156 202406170100159 202406170100161 202406170100167 202406170100168 202406170100171 202406170100180
202406170100191 202406170100192 202406170100195 202406170100198 202406170100199 202406170100202 202406170100214
202406170100215 202406170100216 **గవర్నర్పేట** 202304020100292 202304020100300 202304020100309 202404020100009
202404020100025 202404020100032 202404020100058 202404020100066 202404020100070 202404020100113 **కంకిపాడు**
202304100100682 202304100100757 202304100100772 202304100100779 202304100100794 202304100100809 202304100100818
202304100100830 202304100100836 202304100100865 202304100100880 202304100100882 202304100100886 202304100100893
202304100100900 202304100100906 202304100100909 202304100100920 202304100100923 202304100100934 202304100100951
202304100100989 202304100101128 202304100101244 202304100101330 202304100101350 202304100101369 202304100101421
202404100100031 202404100100054 202404100100069 202404100100071 202404100100072 202404100100108 202404100100111
202404100100117 202404100100126 202404100100135 202404100100154 202404100100173 202404100100183 202404100100190
202404100100198 202404100100199 202404100100201 202404100100214 202404100100229 202404100100233 202404100100236
202404100100252 202404100100256 202404100100289 202404100100290 202404100100294 202404100100295 202404100100298
202404100100299 202404100100320 202404100100327 202404100100332 202404100100337 202404100100338 202404100100351
202404100100358 202404100100359 202404100100362 202404100100365 202404100100369 202404100100370 202404100100379
202404100100383 202404100100394 202404100100395 **మచిలీపట్నం** 202304200100644 202304200100729 202304200100742
202304200100745 202304200100846 202304200100916 202304200101009 202304200101049 202304200101059 202404200100009
202404200100010 202404200100013 202404200100042 202404200100116 202404200100130 202404200100133 202404200100162
202404200100185 202404200100187 202404200100191 **పోరంకి** 202303990100349 202303990100405 202303990100422
202303990100426 202303990100427 202303990100436 202303990100477 202303990100600 202403990100024 202403990100025
202403990100028 202403990100040 202403990100054 202403990100061 202403990100068 202403990100073 202403990100092
202403990100116 202403990100126 202403990100145 202403990100163 **రాజుపేట** 202304880100446 202304880100486
202304880100503 202404880100012 202404880100019 202404880100034 202404880100035 202404880100037 202404880100047
202404880100056 202404880100057 202404880100088 202404880100145 202404880100151 202404880100202 **తాడేపల్లిగూడెం**
202405970100014 202405970100028 202405970100039 202405970100041 202405970100048 202405970100051 202405970100055
ఉయ్యూరు 202303850100393 202303850100579 202303850100620 202303850100634 202303850100661 202303850100664
202303850100680 202303850100688 202303850100691 202403850100020 202403850100031 202403850100085 202403850100097
202403850100098 202403850100109 202403850100110 202403850100116 202403850100155 202403850100158 202403850100169
202403850100182.

2వ వేలం తేది మరియు సమయం : 08.10.2024, మ.02.00 గం. వేలం సెంటర్ : బొంబాయి హోసరీస్ అండ్ ఫ్యాషన్ బిల్డింగ్ యొక్క ఒకటవ అంతస్తులో డో.నం.14-2-1, 2,3, స్టేడియం వద్ద, జి.టి.రోడ్డు, పోతూరివారి తోట్ట, గుంటూరు-522001 (గుంటూరు జిల్లా) **గుంటూరు లాలాపేట** 202304110100072
202304110100155 202304110100159 202304110100161 202304110100179 202304110100186 202304110100196 202304110100201
202304110100231 202304110100238 202304110100239 202304110100325 202304110100336 202304110100407 202404110100019
202404110100035 202404110100037 202404110100053 202404110100056 202404110100058 202404110100063 202404110100077
202404110100086 202404110100087 202404110100091 202404110100092 202404110100100 **మాచవరం** 202304160100479
202304160100493 202304160100518 202404160100007 **మంగళగిరి** 202304290100570 202304290100584 202304290100595
202304290100597 202304290100725 202404290100004 202404290100007 202404290100009 202404290100019 202404290100020
202404290100032 202404290100033 202404290100048 202404290100051 202404290100062 202404290100063 202404290100067
202404290100070 202404290100071 202404290100072 202404290100075 202404290100080 **రేపల్లె** 202305050100697
202305050100716 202305050100726 202305050100732 202305050100760 202305050100808 202305050100818 202305050100829
202305050100847 202305050101076 202305050101164 202405050100018 202405050100021 202405050100026 202405050100044
202405050100046 202405050100060 202405050100109 202405050100115 202405050100126 202405050100136 202405050100142
202405050100143 202405050100153 202405050100156 202405050100159 202405050100161 202405050100166 202405050100176
202405050100185 202405050100202 202405050100221 202405050100229 202405050100253 202405050100264 202405050100289
202405050100295 202405050100304 202405050100306 202405050100308 202405050100312.

విద్యార్థి దశలోనే వామపక్షాల వైపునకు..

దిసనాయకె ముందు అనేక సవాళ్లు

కొలంబో : 'ఎకెడి'గా అందరికీ సుపరిచితులైన దిసనాయకె విద్యార్థి దశలోనే వామపక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు. దేశం, పాలక వర్గం పట్ల ఆ యువకుడికి గల అభిప్రాయాలే మార్క్సిస్ట్-లెనినిస్ట్ మూలాలు కలిగిన జనతా విముక్తి పెరుమునా విద్యార్థి విభాగం వైపునకు నడిపించాయి. రాజకీయాలతో ఏ మాత్రమూ సంబంధం లేని చిన్నపాటి రైతు కుటుంబం నుండి ఆయన వచ్చారు. ప్రభుత్వ సర్వే శాఖలో ఆయన తండ్రి చిరుద్యోగి. తల్లి గృహిణి. 1980వ దశకం చివరి నుండి పార్టీ రాజకీయ ప్రొఫైల్ గణనీయంగా మారుతూ వచ్చింది. 2004-2005లో చంద్రికా కుమారతుంగ బండారునాయకె ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రిగా పనిచేశారు.

ముందున్న సవాళ్లు

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు తన ముందు అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె చేపట్టిన పొదుపు చర్యలను సడలిస్తానని ఎన్నికల ప్రచారం సందర్భంగా దిసనాయకె హామీ ఇచ్చారు. వాటిపై చర్యలు తీసుకోవడం ప్రస్తుతం ఆయన ముందున్న ప్రధాన సవాళ్లలో ఒకటిగా వుంది. అయితే ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రాథమిక నిబంధనల్లో వేటినైనా సవరించిన పక్షంలో ఐఎంఎఫ్ నుండి విడుదల కావాల్సిన 300కోట్ల డాలర్ల రుణ మొత్తాలు ఆగిపోయే ప్రమాదముందని ఇప్పటికే విక్రమసింఘె హెచ్చరించారు.

దేశ సవాళ్ళను ఎదుర్కొనడంలో ఇతరులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా వున్నానని చెప్పారు. ప్రభుత్వం లేదా ఒక పార్టీ లేదా ఒక వ్యక్తి ఈ ముదిరిన సంక్షోభాన్ని పరిష్కరించలేరని, అందరూ కలిసి సంక్షోభ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి వుంటుందని చెప్పారు.

వెనిజులా విదేశాంగ మంత్రి అభినందనలు

శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికైన వామపక్ష నేత దిసనాయకెకు వెనిజులా విదేశాంగ మంత్రి యివాన్‌గిల్ అభినందనలు తెలియచేశారు. శ్రీలంక ప్రజలకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ ఇరు దేశాల మధ్య గల 37ఏళ్ల బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో వుందని చెప్పారు. పరస్పర అభివృద్ధి,. సహకారంపై దృష్టి పెట్టేలా సంబంధాలను మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

రాహుల్ గాంధీ అభినందనలు

శ్రీలంక కొత్త అధ్యక్షుడు దిసనాయకెకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలియజేశారు. పరస్పర వృద్ధి, పురోగతి దిశగా మన దేశాలు కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ అభినందనలు

శ్రీలంకతో సంబంధాలను పటిష్టపరుచుకునేందుకు భారత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ సోమవారం పేర్కొంది. కొత్త అధ్యక్షుడు దిసనాయకెకు అభినందనలు తెలియజేసింది. బహుముఖ సహకారాన్ని కలిగిన సుసంపన్నమైన వారసత్వాన్ని ఇరు దేశాలు కలిగివున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు.

ఎన్‌పిపికి వ్యతిరేకంగా కూటమి కట్టేందుకు విక్రమ సింఘె యత్నాలు

జనతా విముక్తి పెరమున (జెవిపి) నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పవర్ కూటమికి వ్యతిరేకంగా మాజీ అధ్యక్షుడు, మితవాద యుఎన్‌పి నేత రణిల్ విక్రమ సింఘె మధ్యేవాద సాజిత్ ప్రేమదాస నేతృత్వంలోని ఎస్‌జెపిని ఇతర పార్టీలను కలుపుకుని కూటమి కట్టేందుకు యత్నిస్తున్నారు.

దీనిలో భాగంగా సోమవారం ఉదయం విక్రమసింఘె, సీనియర్ నేతలతో సమావేశమయ్యారు. ఉమ్మడి వేదిక ఏర్పాటులో పాలు పంచుకోవాల్సిందిగా సామాజి జన బలవేగయ (ఎస్‌జెబి)ని ఆహ్వానించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎన్‌పిపికి వ్యతిరేకంగా ఫ్రంట్ ఏర్పడేలా ఈ రెండు గ్రూపులు తిరిగి ఏకం కావాలని విక్రమ సింఘె ప్రతిపాదించారు.

ఏచూరి సంస్మరణ సభలో మాట్లాడుతున్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్

ఏచూరి అందరివాడు

- భారతదేశ భావజాలానికి ప్రతీక
- యువ తరానికి మార్గదర్శి
- సంస్మరణ సభలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సీతారాం ఏచూరి ఒక్క సిపిఎంకే కాదు, అందరికీ చెందిన వ్యక్తి అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అన్నారు, ఇండియా బ్లాక్ ఏర్పాటుకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి ప్రధాన కారకుడని కొనియాడారు. చెన్నైలో సిపిఎం తమిళనాడు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఆయన ప్రసంగించారు. తాను అమెరికాలో ఉన్న సమయంలో ఏచూరి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకున్నట్లు తెలిపారు. ఏచూరి భారతదేశ భావజాలానికి ప్రతీక అని, ఆయన మృతి ఆ భావజాలానికి తీరని లోటు అని అన్నారు. డిఎంకె మాజీ అధినేత కరుణానిధికి, తనకు ఏచూరికి ఉన్న సాన్నిహిత్యాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. పొత్తు చర్చలు ప్రారంభమైనప్పుడల్లా, తమిళనాడుకు చెందిన కొందరు నేతలు పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలు చేసినప్పుడల్లా సీతారాం ఏచూరి చిరునవ్వుతో ముందుకుసాగే వారనే స్టాలిన్ అన్నారు. "నేను ఆయన చిరునవ్వును ఎప్పటికీ మరచిపోలేను" అని పేర్కొన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ భారతదేశానికి చెందిన అనేక మంది నాయకులను తయారు చేసిందని, వారిలో ఏచూరి అద్భుతమైన వ్యక్తి అని, ఆ సంస్థను వామపక్షాలకు కోటగా మార్చారని స్టాలిన్ అన్నారు. ఇండియా బ్లాక్ ఏర్పాటులో ఏచూరి కీలకపాత్ర పోషించారని స్టాలిన్ గుర్తు చేసుకున్నారు. "ఆయనకి కొన్ని పార్టీలతో కొన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ, బిజెపిని ఓడించే ప్రాముఖ్యతను ఏచూరి గ్రహించారని అన్నారు. కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు" అని స్టాలిన్ అన్నారు. ఏచూరి గొప్ప రచయిత కూడా అని పేర్కొన్నారు. ఆయన రాసిన పుస్తకం 'మోడీ గవర్నమెంట్ : న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం)' ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో సాగుతున్న దుష్పరిణామాలను వివరించిందని చెప్పారు. ఏచూరి యువ తరానికి మార్గదర్శకంగా నిలిచారని, ఆయన సామ్యవాద, సమాన, లౌకిక భారత్ కల నెరవేర్చుకోవడం మన కర్తవ్యమని స్టాలిన్ అన్నారు.

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు జి. రామకృష్ణన్ మాట్లాడుతూ ఏచూరి మరణం యావత్తూ దేశానికే తీరని లోటని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. అలాగే ఆయనకు తమిళనాడుతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఆయన మద్రాస్‌లో పుట్టిన యోధుడని గుర్తు చేశారు. అంతకు ముందు ఏచూరి చిత్రపటానికి సిఎం స్టాలిన్, జి. రామకష్ణన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కె. బాలకృష్ణన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ముత్తరసన్, ద్రవిడ కజగం నేత కె. వీరమణి, ఎండిఎంకె ప్రధాన కార్యదర్శి వైకో, టిఎన్‌సిసి అధ్యక్షుడు కె. సెల్వపెరుంతగై, సిపిఎం సీనియర్ నేత టికె రంగరాజన్ సహా డిఎంకె కూటమి నాయకులు పుష్పాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు.

లైంగికదాడికి నిరాకరించిందని..

చిన్నారి ప్రాణాలు తీసిన ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపల్

- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు
- గుజరాత్ దహోడ్ జిల్లాలో ఘటన

గాంధీనగర్ : గుజరాత్‌లో దారుణం జరిగింది. లైంగికదాడికి నిరాకరించినందుకు ఆరేండ్ల చిన్నారిని ఒక ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపల్ చంపేశాడు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దారుణ ఘటన దహోడ్ జిల్లాలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దహోడ్ జిల్లా సింగవద్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ గోవింద్ నాథ్ అదే స్కూల్‌లో చదువుకుంటున్న ఆరేండ్ల చిన్నారిపై ఈ దారుణానికి ఒడిగట్టాడు. గురువారం ఉదయం 10.20 గంటల ప్రాంతంలో కారులో ప్రిన్సిపల్ స్కూల్‌కు వెళ్తున్నాడు. ఆ సమయంలో చిన్నారి తల్లి అభ్యర్థన మేరకు బాలికను కారులో పాఠశాలకు తీసుకెళ్లటానికి గోవింద్ నాథ్ అంగీకరించాడు. అయితే, ఆ రోజు బాలిక స్కూల్‌కు రాలేదని తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలిపారు.

సాయంత్రం స్కూల్ అయిపోయినప్పటికీ బాలిక ఇంటికి తిరిగిరాకపోవటంతో ఆమె తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలిక కోసం తల్లిదండ్రులు, బంధువులు వెతకటం ప్రారంభించారు. స్కూల్ బిల్డింగ్ వెనకభాగంలో అపస్మారకస్థితిలో పడి బాలిక కనిపించింది. దీంతో తీవ్ర ఆందోళన చెందిన బాలిక తల్లిదండ్రులు ఆమెను స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే, బాలిక అప్పటికే మృతి చెందిందని వైద్యులు వెల్లడించారు. ఊపిరాడకపోవటం కారణంగానే బాలిక ప్రాణాలు కోల్పోయిందని పోస్ట్‌మార్టం నివేదికలో వెల్లడైంది.

ఈ ఘటనపై సమాచారమందుకున్న పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలు, ప్రిన్సిపల్ స్కూల్‌ను విడిచి వెళ్లిన సమయాన్ని బేరీజు వేసుకొని పోలీసు అధికారులు విశ్లేషించుకున్నారు. ప్రిన్సిపల్‌నే ప్రధాన అనుమానితుడిగా భావించి విచారించారు. దీంతో పోలీసు దర్యాప్తులో గోవింద్ నాథ్ తన నేరాన్ని అంగీకరించాడు. తొలుత తనకేమీ తెలియదనీ, బాలికలను స్కూల్ వద్దే దింపానని బుకాయించిన గోవింద్ నాథ్.. ఆ తర్వాత బాలికను చంపినట్టు నేరాన్ని ఒప్పుకున్నాడు. కారులో చిన్నారిపై లైంగికదాడి చేసే ప్రయత్నాన్ని గోవింద్ నాథ్ చేశాడు. అయితే అందుకు బాలిక నిరాకరించింది. దీంతో కోపోద్రేక్తుడైన నిందితుడు బాలిక అరవకుండా నోటిని, ముక్కును గట్టిగా అదిమి పట్టి శ్వాస ఆడకుండా చేశాడు. దీంతో బాలిక స్పృహ కోల్పోయింది. స్కూల్‌కు చేరటానికి ముందే బాలిక ప్రాణాలు తీసిని గోవింద్ నాథ్.. తన కారును పాఠశాల వద్ద పార్క్ చేశాడు. కారులోనే బాలిక మృతదేహం ఉన్నది. తన మీద ఎలాంటి అనుమానమూ రాకుండా సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బాలిక స్కూల్ బ్యాగ్, స్లిప్పర్‌లను ఆమె తరగతి గదిలో గోవింద్ నాథ్ పెట్టాడు. బాలిక మృతదేహాన్ని పాఠశాల భవనం వెనకవైపు పడేశాడు.

కాంగ్రెస్.. దళిత వ్యతిరేక పార్టీ

అమిత్‌షా

ఫతేహాబాద్ (హర్యానా) : దేశంలో ప్రధాన ప్రతిపక్షపార్టీ కాంగ్రెస్ దళిత వ్యతిరేక పార్టీ అని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. హర్యానాలోని ఫతేహాబాద్‌లో జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి జరిగిన తరువాత రిజర్వేషన్లు అవసరం లేదని, వాటిని తొలగిస్తామని రాహుల్ గాంధీ ఇటీవల అమెరికాలో చెప్పారని, రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఈ వ్యాఖ్యలే చెబుతున్నాయని తెలిపారు. 370 ఆర్టికల్ ఇక ఎప్పటికీ రాదని అన్నారు.

శాసన సంస్థల సహకారం లేకుండా

స్వావలంబన అసాధ్యం

- సిపిఎ ఇండియా రీజియన్ ప్లీనరీ సెషన్‌లో లోక్‌సభ స్పీకరు ఓం బిర్లా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

శాసన సంస్థల సహకారం, మద్దతు లేకుండా స్వావలంబన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం సాధ్యం కాదని లోక్‌సభ స్పీకరు ఓం బిర్లా పేర్కొన్నారు. సోమవారం నాడిక్కడ పార్లమెంటులో పదో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిఎపి) ఇండియా రీజియన్ ప్లీనరీ సెషన్ జరిగింది. దీనికి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ ఛైర్మన్, లోక్‌సభ స్పీకరు ఓంబిర్లా అధ్యక్షత వహించారు. ఈ ప్లీనరీ సెషన్ థీమ్ 'సుస్థిరమైన, సమగ్ర అభివృద్ధిలో శాసనసభల పాత్ర'పై ప్రతినిధులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ.. శాసనసభ తన విధులను సజావుగా నిర్వర్తించడంతో సుస్థిరమైన, సమ్మిళిత అభివృద్ధిని సాధించగలదని, ఇది అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని, సమాజంలోని అన్ని తరగతుల వారికి సమాన అవకాశాలు, సమాజంలోని బలహీన, అణగారిన తరగతులకు సమాన ప్రవేశం ఉంటుందని ఆయన అన్నారు.

ఏడు దశాబ్దాల ప్రయాణంలో దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో తాము ఎంతవరకు సఫలమయ్యామో ఆలోచించుకోవాలని, ఈ ఆత్మపరిశీలన లేకుండా సమ్మిళిత అభివృద్ధి కల సాకారం కాదన్నారు. సమ్మిళిత అభివృద్ధిలో దేశ సుపరిపాలన, సామాజిక పురోగతి, ఆర్థిక వృద్ధి, పర్యావరణ సుస్థిరతతో సహా అభివృద్ధి వివిధ అంశాలను కలిగి ఉందని నొక్కి చెప్పారు. దేశ పార్లమెంటు ఆమోదించిన చారిత్రాత్మక చట్టాలు, దేశంలో అభివృద్ధిని వేగవంతం చేశాయని అన్నారు. చట్టసభల సామర్థ్యాన్ని, పనితీరును మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలనా వ్యవస్థను తీర్చిదిద్దడంతోనే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. సమ్మిళిత పాలన స్ఫూర్తికి భారత రాజ్యాంగం బలమైన ఉదాహరణ అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని నొక్కి చెప్పారు. శాసనసభలు అట్టడుగు స్థాయి సంస్థలతో, ముఖ్యంగా పంచాయతీరాజ్ సంస్థలతో కలిసి పనిచేయాలని సూచించారు. అలా చేయడంతోనే ప్రజల అవసరాలు, ఆకాంక్షలను తీర్చే తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించగలుగుతారని అన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్, రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు, తెలంగాణ అసెంబ్లీ స్పీకరు గడ్డం ప్రసాద్ కుమార్, వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి అసెంబ్లీ స్పీకర్లు, శాసన మండలి ఛైర్మన్లు హాజరయ్యారు.

ఎంఎం లారెన్స్‌కు తుది వీడ్కోలు

- భౌతికకాయం మెడికల్ కాలేజీకి అప్పగింత

కొచ్చి: సిపిఎం సీనియర్ నేత ఎంఎం లారెన్స్‌కు కేరళ ఘనంగా వీడ్కోలు పలికింది. స్కావెంజర్ల నుండి పారిశ్రామిక కార్మికుల వరకు కార్మికులను సంఘటితం చేసి, వారి హక్కులను పొందేలా చేసిన ప్రియతమ నాయకుడికి రాష్ట్రం నివాళులర్పించింది. ఎర్నాకులం మెడికల్ ట్రస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 21న ఆయన మరణించిన విషయం తెలిసిందే. మెడికల్ ట్రస్ట్ ఆసుపత్రి మార్చురీలో వుంచిన లారెన్స్ భౌతికకాయాన్ని సోమవారం ఉదయం గాంధీనగర్‌లోని ఇంటికి తీసుకువచ్చారు. అనంతరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజల సందర్శనార్థం టౌన్ హాల్ కు తరలించారు. ఆ తర్వాత లారెన్స్ కోరిక మేరకు భౌతికకాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం కలమసేరీ మెడికల్ కాలేజీకి అప్పగించారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి తమ ప్రియ మిత్రుడికి నివాళు లర్పించారు.

లారెన్స్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎల్‌డిఎఫ్ కన్వీనర్ టిపి రామకృష్ణన్

లారెన్స్ భౌతికకాయానికి చర్చిలో అంతిమ సంస్కారాలు నిర్వహించాలని, వైద్య కళాశాలకు అప్పగించవద్దని ఆయన కుమార్తె ఆశా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చి, అనాటమీ చట్టం ప్రకారం నిర్ణయం తీసుకోవాలని, అప్పటి వరకు దానిని మార్చురీలో ఉంచాలని వైద్య కళాశాలను ఆదేశించింది. మెడికల్ కాలేజీకి తరలించే సమయంలో బిజెపి మద్దతుదారైన ఆశా ఉద్రిక్తత సృష్టించేందుకు ప్రయత్నించారు. లారెన్స్ చివరి కోరిక ప్రకారం... శరీరాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం అప్పగించాలని హైకోర్టు నిర్ణయించింది. ఈ కోరికను తన తండ్రి తనతో చెప్పాడని ఆయన కుమారుడు అడ్వా. ఎంఎల్ సజీవ్ తెలిపారు. తన సోదరి ఆర్‌ఎస్‌ఎస్ చేతిలో సాధనమని, పార్టీని, నేతలను ఇరకాటంలో పెట్టే ప్రయత్నంలో భాగమే ఈ డ్రామాలు అని సజీవ్ అన్నారు.

లెబనాన్‌పై ఇజ్రాయిల్ రాక్షసత్వం

- 300కి పైగా లక్ష్యాలపై వైమానిక దాడులు
- 274 మంది మృతి, 700మందికి పైగా గాయాలు

ఇజ్రాయిల్ బాంబుదాడులతో దక్షిణ లెబనాన్

బీరుట్ : దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ దళాలు సోమవారం జరిపిన క్రూరమైన బాంబు దాడుల్లో 274 మంది మరణించారు. వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. మరణించిన వారిలో 21 మంది పిల్లలు, 31 మంది మహిళలు ఉన్నారు. 300కి పైగా లక్ష్యాలపై ఇజ్రాయిల్ దాడి చేసి, భారీగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలిగించినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రి విలేకరులకు తెలిపారు. క్రూరమైన 15 ఏళ్ల అంతర్యుద్ధం ముగిసినప్పటి నుండి లెబనాన్‌లో చోటు చేసుకున్న అత్యంత ఘోరమైన రోజు ఇదే. తర్వాత ఇంత భీకరంగా జరుగుతున్న దాడులివేనని పరిశీలకులు పేర్కొన్నారు. వైమానిక దాడులు ఉధృతం అవుతున్న నేపథ్యంలో వేలాదిమంది లెబనాన్ జాతీయులు దక్షిణ ప్రాంతం నుండి సురక్షిత ప్రాంతాలకు పారిపోతున్నారు. దక్షిణ ఓడరేవు నగరమైన సిడాన్ వెలుపల ప్రధాన హైవే, బీరుట్‌వైపు వెళు తున్న కార్లు, ఇతర వాహనాలతో రద్దీగా మారింది. లెబనాన్‌లో ఆటవికంగా జరుగుతున్న దాడులను, దురాక్రమణలను హమాస్ తీవ్రంగా ఖండించింది. ఇంత విశృంఖలంగా దాడులు జరపడం యుద్ధ నేరం కిందకే వస్తుందని హమాస్ పేర్కొంది. ఇటువంటి క్లిష్ట సమయంలో హిజ్బుల్లాకు, లెబనాన్ సోదరులకు సంఘీభావంగా నిలుస్తామని హామీ ఇచ్చింది. ఈ దాడుల వల్ల తలెత్తే ప్రమాదకరమైన పర్యవసానాలను ఎదుర్కొనడానికి ఇజ్రాయిల్ సిద్ధంగా వుండాలని ఇరాన్ హెచ్చరించింది. ఈమేరకు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి నాజర్ కనాని ఒక ప్రకటన చేశారు. పాలస్తీనా భూభాగాల్లో ఇజ్రాయిల్ నేరాలు, లెబనాన్‌కు వాటిని విస్తరించడం ఇవన్నీ కూడా ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి భద్రతలకు తీవ్రమైన ముప్పు కలగజేస్తాయనడానికి ఇదొక స్పష్టమైన ఉదాహరణ అని వ్యాఖ్యానించింది. ఇజ్రాయిల్-లెబనాన్ సరిహద్దుల్లో చెలరేగుతున్న ఉద్రిక్తతలతో ప్రాంతీయంగా పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదముందని ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక బలగాలు హెచ్చరించాయి. ఈ దాడులకు ప్రతిగా తాము కూడా స్పందించామని, రెండు ఇజ్రాయిల్ లక్ష్యాలపై రాకెట్లతో దాడి చేశామని ప్రకటించింది. వైమానిక దాడులు ఉధృతమైన నేపథ్యంలో స్కూళ్లు, యూనివర్శిటీలు మూతపడ్డాయి. నిర్వాసితులకు కేంద్రాలుగా వాటిని మార్చేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ కార్యాలయం: "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032
శాఖ కార్యాలయం: 9-11-5-ఎ, 1వ అంతస్తు, మొహమ్మద్ మొహిద్దీన్ ముంతాజ్ మ్యాన్షన్, అరండల్‌పేట, నరసరావుపేట, గుంటూరు (జిల్లా)-522601.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తనాఖదారుడు ఇక్కడ తెలియజేయడం ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీకు వ్యతిరేకంగా కంపెనీ చర్యలు మొదలు పెట్టింది మరియు చట్టం యొక్క 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నలాడ్జ్‌మెంట్ ద్వారా మీకు నోటీసు పంపించడమైనది. రుణగ్రహీత/ల కారణంగా డెలివరీ కాకుండా తిరిగివచ్చింది. కావునా, మిమ్మిల్ని ఇక్కడ నోటీసు తీసుకొనుటకు పిలువడమైనది మరియు ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా అక్కడ నుండి పొందిన వడ్డీతో సదరు ఖాతా ఎదురుగా పేర్కొన్న మిగిలిన లోను మొత్తం చెల్లించవలెను, విఫలమైనయెడల వడ్డీల మరియు వ్యయాలతో దాని బకాయిలు తెలిసిన మేరకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ అమలుచేయుట ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద దాని హక్కులు అధ్యాయనం చేయుట ద్వారా మీకు వ్యతిరేకంగా కంపెనీ ముందుకెళ్తుంది. ఈ నోటీసు కంపెనీకి ఏ ఇతర పరిహారం లభించకుండా పక్షపాతం లేకుండా మీకు సంబోధించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

లోను ఖాతా నం. & రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా	లోను మొత్తం	బకాయి మొత్తం
లోను ఖాతా నంలు.- X0HEGUN00002310191, X0HERAO00004494856 డిమాండ్ నోటీసు తేది :06.09.2024 1) లోకేష్ బాబు ఇక్కుర్తి (దరఖాస్తుదారు), డో.నం.2-90, 9వ లైన్, పురుషోత్తంపట్నం ఏరియా, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్-522616. 2) లోకేష్‌బాబు ఇక్కుర్తి (దరఖాస్తుదారు). 3) నరేష్ ఇక్కుర్తి (సహ దరఖాస్తుదారు), 4) సుశ్మిత ఇక్కుర్తి (సహ దరఖాస్తుదారు), 5) మల్లేశ్వరి ఇక్కుర్తి (సహ దరఖాస్తుదారు), అందరి నివాసం : 5-86/బి, టిసుందర్, అంబటి వారి బజారు, టి సుందర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522318. 6) శ్రీ సాయి బృందావన్ ఫ్యామిలీ రెస్టారెంట్ (సహ దరఖాస్తుదారు), ప్లాట్ నం.53, 1వ అంతస్తు, కోమల రెసిడెన్సీ, ఆంధ్రప్రదేశ్-522601.	Rs. 73,50,000/- 18,00,000/-	రూ.86,60,400/- 06.09.2024 నాటికి దానిపై వడ్డీతో కలిపి.

ఆస్తి షెడ్యూల్ : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉపజిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, బ్లాక్ నం.2, పురుషోత్తపట్నం సర్వే నం.159, చిలకలూరిపేట మున్సిపాలిటీ ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.2-90, కవర్‌చేయబడిన ఆర్.సి.సి. రూఫ్ విస్తీర్ణం 82.75 చ.గ.లు. లేదా 520 చ.అ.లు. గ్రౌండ్ మరియు రెసిడెన్షియల్ భవనం ఒకటవ అంతస్తు 520 చ.అ.లు. ఉన్న హద్దులు : తూర్పు : మున్సిపల్ బజారు 16.10 అ.లు., దక్షిణం : మద్దినేని శ్రీనివాస చక్రవర్తి ఇంటి ఆస్తి ప్రక్కన సబ్జెక్ట్ ఆస్తి 44.3 అ.లు., పడమర : ఆకుల వెంకట సుబ్రమణ్యం ఇంటి కాంపౌండ్ గోడ 16.10 అ.లు., ఉత్తరం : వరద వెంకట రత్నం ఇల్లు 44.3 అ.లు.

తేది: 24.09.2024
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి
మెస్సర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम्.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

सत्यमेव जयते

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (సి-పేస్)
ఐఐసిఏ బిల్డింగ్, 7వ అంతస్తు,
ప్లాట్ పి-6,7,8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్,
గుర్గావ్, హర్యానా-122050.
ఇమెయిల్: roc.cpace@mca.gov.in

ఫారమ్ నెం.STK-6
బహిరంగ ప్రకటన
[కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248లోని సబ్-సెక్షన్ (2) మరియు సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల రూల్ 7 (రిజిస్టర్ ఆఫ్ కంపెనీస్ నుండి కంపెనీల పేర్ల తొలగింపు) రూల్స్, 2016]

పబ్లిక్ నోటీసు: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/857 తేదీ: 03-09-2024

రిఫరెన్స్:
(1) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (5) కంపెనీల పేర్లను స్ట్రైకింగ్ ఆఫ్ లేదా తొలగించడం విషయంలో:

క్ర. సం.	వర్క్ ఐటం	CIN	కంపెనీ పేరు
1	AA9822178	U24304AP2019PTC111612	కోర్వాంటిస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్
2	AA9576238	U92490AP2021PTC117502	శ్రీ వేంకటేశ్వర రోబోటిక్స్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్
3	AA9557781	U74999AP2018PTC109630	మెట్రోపాలిటన్ అసోసియేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
4	AA9696974	U51909AP2012PTC078851	మకం ట్రేడింగ్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
5	AA9991500	U52609AP2022PTC123209	హిల్‌ప్లై స్పైసెస్ ప్రైవేట్ లిమిటెడ్

(2) కంపెనీల రిజిస్ట్రార్ కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248(2) కింద దాని/వారి పేరు (ల)ని తీసివేయడానికి పైన పేర్కొన్న కంపెనీల నుండి దరఖాస్తులను స్వీకరించినట్లు నోటీసు ఇవ్వబడింది. వారు విలీనం చేసిన ఒక సంవత్సరంలోపు వ్యాపారాన్ని ప్రారంభించడంలో విఫలమయ్యారనే కారణంతో లేదా కంపెనీ(ఐఎస్) కొనసాగిస్తున్న/దీనిని కొనసాగించడం లేదు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 455 లేదా కంపెనీ(స్) ప్రకారం నిద్రాణస్థితిలో ఉన్న కంపెనీ స్థితిని పొందడం కోసం అటువంటి వ్యవధిలోపు ఎలాంటి దరఖాస్తు(లు)ను పొందడం కోసం తక్షణమే ముందున్న ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఏదైనా వ్యాపారం లేదా ఆపరేషన్ నిద్రాణమైన కంపెనీ స్థితిని పొందారు/మెమోరాండమ్‌కు చందాదారులు వారు చేపట్టిన సభ్యత్వాన్ని చెల్లించలేదు. కంపెనీని విలీనం చేసే సమయంలో చెల్లించడానికి మరియు ఈ ప్రభావానికి సంబంధించిన డిక్లరేషన్ లోపల దాఖలు చేయబడలేదు. సెక్షన్ 12లోని సబ్-సెక్షన్ (9) కింద నిర్వహించిన భౌతిక ధృవీకరణ తర్వాత వెల్లడైనట్లుగా, సెక్షన్ 10ఏ/లోని సబ్‌సెక్షన్ (1) కింద నూట ఎనభై రోజులు ఏ వ్యాపారం లేదా కార్యకలాపాలను కొనసాగించలేదు, కానీ అది/అవి దాని/వారి రిజిస్ట్రేషన్‌ను కంపెనీలుగా కొనసాగించాలనుకోవద్దు మరియు కంపెనీల రిజిస్టర్ నుండి దాని/వారి పేర్లను తీసివేయమని/స్ట్రైక్ చేయాలని అభ్యర్థించారు.

(3) తదనుగుణంగా, కంపెనీల రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లను కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించాలని లేదా కొట్టివేయాలని ప్రతిపాదించారు.

(4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేరును ప్రతిపాదిత తొలగింపు లేదా కొట్టివేయడాన్ని వ్యతిరేకించే ఏ వ్యక్తి అయినా ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి ముప్పై రోజులలోపు పైన పేర్కొన్న కార్యాలయ చిరునామాకు తన అభ్యంతరాన్ని పంపవచ్చు.

ఇర్ఫాన్ టిర్కీ
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0408/2425

మీకోసం

పాలు, టీ వేడి చేస్తున్నప్పుడు ఆ గిన్నెల మీద స్టీల్ అట్లకాడ లేదా చెక్క గరిటె ఉంచితే పొంగకుండా ఉంటాయి.

జీవన సౌరభం

అత్యున్నత స్థానానికి చేరాలంటే, ఎన్నో అడ్డంకులు దాటవలసి ఉంటుంది. వాటన్నిటినీ నేర్పుతో ఓర్పుతో అధిగమిస్తే విజయం సొంతం అవుతుంది.

పుల్లారు బుద్ది

ఆలుగుబిల్లి గ్రామంలో రామయ్యమ్మ పెద్దఅప్పారావు దంపతులు నివసిస్తూ ఉండేవారు. వారి కొడుకు ఈశ్వర్రావు. ఈశ్వర్రావుకి పెళ్లి నిశ్చయమైంది. ఒక శుభముహూర్తాన పెళ్ళిరాట వేసి పెళ్ళికొడుకుని చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. పొరుగింటి చినఅప్పారావు చిన్నకొడుకు రాముని పుల్లారుబుడ్డిగా కూర్చోబెట్టాలి అనుకున్నారు. ఆ విషయాన్ని చినఅప్పారావు దంపతులకు తెలియచేశారు. తన కొడుకు పుల్లారుబుడ్డి అవుతున్నందుకు ఎంతో ఆనందించారు చినఅప్పారావు దంపతులు. ఆ విషయం తెలిసిన రాము స్నేహితులు 'పుల్లారుబుడ్డి, పుల్లారుబుడ్డి' అని ఎగతాళి చెయ్యడం మొదలు పెట్టారు. అది విన్న చినఅప్పారావు, రాము స్నేహితులనందరినీ పిలిచి 'మీకు పుల్లారుబుడ్డి అంటే తెలుసా" అని అడిగాడు.

'మాకు తెలియదు' అన్నారు పిల్లలు. 'అయితే రేపు ఉదయం ఇక్కడికి రండి మీకు తెలుస్తుంది' అన్నాడు. 'సరే' నని వెళ్ళిపోయారు. పుల్లారుబుడ్డి అంటే ఏమిటో తెలుసుకోవాలని మర్నాడు ఉదయాన్నే రాము దగ్గరికి వచ్చారు స్నేహితులంతా.

పెద్దఅప్పారావు ఇల్లు బంధువులతో కళకళ లాడుతూ ఉంది. మంగళ వాయిద్యాల నడుమ పెద్దఅప్పారావు దంపతులు, ముత్తైదువలు కలసి ముహూర్తపు రాట వేశారు. చావడిలో తూర్పు ముఖంగా కుర్చీలు వేసి పెళ్లి కొడుకుని, రాముని కూర్చోబెట్టారు. ఒక వైపు పేరంటాళ్ళు పెళ్ళికొడుకు ఈశ్వర్రావుని మరొక వైపు రాముని ముస్తాబు చేసారు. ఇద్దరికీ కళ్యాణ తిలకం దిద్దారు. కాళ్ళకు పారాణి రాశారు. బుగ్గను చుక్క పెట్టారు. మెడలో కర్పూరపు దండలు వేశారు. పన్నీరు బుడ్డితో పన్నీరు చల్లారు, అత్తరు రాశారు. ఇల్లంతా అత్తరు సువాసనతో ఘుమ ఘుమ లాడింది. ఇద్దరికీ హారతి ఇచ్చారు. పెళ్లి కొడుకు, రాము పెద్దవారి పాదాలకు నమస్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఇదంతా రాము స్నేహితులు వింతగా చూస్తు కూర్చున్నారు. 'రాముని కూడా పెళ్ళికొడుకులా ముస్తాబు చేశారు ఎందుకో" అన్నాడు ఓ స్నేహితుడు. చినఅప్పారావు రాము స్నేహితులందరినీ పిలిచి 'పుల్లారుబుడ్డి అంటే ఏమిటో ఇప్పటికైనా అర్థమయ్యిందా?' అని అడిగాడు. ఒకరి ముఖాలు ఒకరు చూసి నవ్వుకున్నారు.

'పెళ్లికొడుక్కి తోడుగా పెళ్లికాని అబ్బాయిని, పెళ్లికూతురికి తోడుగా పెళ్లికాని అమ్మాయిని కూర్చోబెడతారు. తోడుగా ఉండే వారు కాబట్టి తోడపెళ్ళికొడుకు, తోడపెళ్లికూతురు అనేవారు. రాను రాను ఆ పదాలు తోటపెళ్ళికొడుకు, తోటపెళ్ళికూతురుగా మారాయి. వీరినే పుల్లారుబుడ్డి అని కూడా పిలుస్తారు' అని వివరించాడు చినఅప్పారావు. 'ఇప్పుడు అర్థమైంది' అన్నారు రాము స్నేహితులు.

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.



బొమ్మ గీయండి!

పిల్లలూ , ఈ రోజు స్పైడర్ బొమ్మ గీయడం నేర్చుకుందామా. ఈ బొమ్మలో ఇచ్చిన అంకెలు ఆధారంగా బొమ్మ గీయండి.

నేను గీసిన బొమ్మ

ఆద్యంత్ సంగిరెడ్డి,
3వ తరగతి,
ఎయిర్‌ఫోర్స్ స్కూల్,
వాయుసేన నగర్,
నాగ్‌పూర్, మహారాష్ట్ర.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

భలే.. భలే చిట్టిరోబోలు

నూతన నైపుణ్యాలు అలవర్చుకుందాం..

కుట్టు మిషన్, చేతిగడియారం, ఫ్యాక్టరీల్లో యంత్రాలు, స్మార్ట్‌ఫోన్...ఇవన్నీ మెషిన్ల కిందకే వస్తాయి. గత 200 నుంచి 300 ఏళ్ల నుంచి ఇవి మనిషి శ్రమను తగ్గిస్తున్నాయి. ఇవన్నీ మనం ఏమి చేయాలనుకుంటున్నామో అవి చేస్తున్నాయి. మచ్చుకు మనం బ్రేక్ వేస్తే కారు ఆగడం, ఆక్సిలరేటర్ నొక్కితే ముందుకు వెళ్లటం లాంటివి దీనిలో భాగమే. ఫోన్ విషయానికి వస్తే మనం కాల్ నొక్కితే అవతలి వ్యక్తికి ఫోన్ వెళ్తుంది. లేదంటే లేదు. ఇవన్నీ మనం చెబితే చేస్తాయి. వాటంతట అవి చేయలేవు. మరో వారంలో కారు చెడిపోతుందని..మరికొద్ది నెలల్లో క్యాన్సర్ వస్తుందని తెలిస్తే ఎన్ని అవస్థలు తప్పుతాయో. ఎంత జాగ్రత్త పడొచ్చో ఆలోచించండి..మీరు వస్తుండగానే మీ ముఖాన్ని గుర్తించి మీ ఇంటి తలుపులు తెరుచుకోవటం, వెనుకసీటులో హాయిగా పడుకుంటే వేలకిలోమీటర్లు డ్రైవర్ లేకుండా మీ కారు వెళ్లిపోవటం ఊహించటానికి చిత్రంగా ఉన్నా...అవన్నీ ఇప్పుడు నిజంగానే జరుగుతున్నాయి. అదంతా కృత్రిమమేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఫలితమే. ఈ ఆధునిక టెక్నాలజీ కొంగొత్త కోర్సులకు భారీ సంఖ్యలో ఉద్యోగాల సృష్టికి కారణమవుతోంది. ఇంకొన్ని రంగాల్లో ఉద్యోగాల కోతకూ గురవుతోంది. కొన్ని దుష్పరిణామాలున్నా అధునాతన టెక్నాలజీని ఆహ్వానించాల్సిందే.

విజయవాడ కృష్ణలంకలోని కృష్ణచైతన్య పబ్లిక్ స్కూలులో గత కొద్దిరోజులుగా రోబోటిక్స్ సెన్సార్ టెక్నాలజీ తరగతులు కొనసాగుతున్నాయి. 6 నుంచి 9వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను బృందాలుగా ఏర్పాటుచేసి ఈ శిక్షణా తరగతులు బోధిస్తున్నారు. ఏరోజు కారోజు మొదటగా థియరీ తరగతులు బోధిస్తూ నేర్చుకున్న విషయాలపై ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో ప్రయోగాలు చేస్తున్నారు. 'ఎడ్జ్ డిటెక్షన్ రోబోట్ వెహికల్'ను తయారుచేయించారు. ఇందులో గ్రావిటీ డిజిటల్ ప్రాక్సిమిటీ సెన్సార్, రిలే మాడ్యూల్స్, వోల్టేజ్, స్పీడ్ కంట్రోలర్స్, అల్ట్రాసోనిక్ సెన్సార్స్, స్టెప్పర్ మోటార్లను ఉపయోగించారు. ఇది ఘాట్‌రోడ్డులో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఉపయోగపడుతుంది.

ప్రాథమికస్థాయిలోని విద్యార్థులు సైతం డిప్లమో, ఇంజనీరింగ్ విద్యార్థులస్థాయి అవగాహనతో చక్కగా ప్రాజెక్టులను తయారుచేస్తున్నారు. విదేశాల్లో ఈ తరహా తరగతులకు విశేషమైన ప్రాచుర్యం ఉంది. మనదేశంలో ఇప్పుడిప్పుడే ఓ మోస్తరు స్థాయిలో అవగాహన ఏర్పడుతోంది. ఈనేపథ్యంలో కృష్ణచైతన్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ లకిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి రోబోటిక్స్ తరగతులకు శ్రీకారం చుట్టారు. గత రెండేళ్లుగా ఓ మాదిరిగా తరగతులు ఏర్పాటు చేయించారు. ఈ ఏడాది నుంచి విద్యార్థుల్లో ఇన్నోవేషన్ థాట్స్ రావటమే లక్ష్యంగా తరగతులను కొనసాగిస్తున్నామని ఆయన అంటున్నారు. విద్యుత్‌బోర్డుతో సెన్సార్ ఆధారిత వ్యవస్థను ఏర్పాటుచేయటం, దానిని ఆపరేట్ చేయటం ఇక్కడ అత్యంత ముఖ్యమైన విషయం. సెన్సార్ టెక్నాలజీ, డిజైన్ టెక్నాలజీ ద్వారా దేనినైనా ఆటరేట్ చేసే అవకాశాలున్నాయి. ఆకాశంలో వెళ్లే విమానాన్ని సైతం నియంత్రించే వ్యవస్థ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది. అందువల్ల నేడు అన్ని రంగాల్లో ఎఐ, ఎంఐ టెక్నాలజీలను ఉపయోగిస్తున్నారు.

-యడవల్లి శ్రీనివాసరావు

సృజనాత్మకతకు దోహదం

మనిషి చేసే పనుల్లో కొన్నయినా వేగంగా చేసే కృత్రిమమేథతో తయారైన రోబోలు సైతం చేస్తున్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, రక్షణ విభాగాల్లో సైతం విరివిగా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుత సమాజం మొత్తం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ (ఎఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) విధానంలో నడుస్తోంది. రోబోటిక్స్ దీనిలో భాగమే. మనం ఏ రంగంలో ఉన్నా మరింత సృజనతో నైపుణ్యతకు రోబోటిక్స్ అవసరం ఉంది. ఈ టెక్నాలజీ నేర్చుకుంటే ఏ రంగంలోనైనా నిపుణత సాధించొచ్చు. రోబోటిక్స్ తయారీ ద్వారా క్రియేటివిటీ థింకింగ్ స్కిల్స్, ఇన్నోవేటివ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టు డిజైనింగ్ టెక్నాలజీ వంటివి ఇంజనీరింగ్ స్థాయి అవగాహనతో నేర్పిస్తున్నారు. తద్వారా 5వ తరగతిలో ప్రారంభిస్తే 10వ తరగతి వచ్చేలోపుగా ఈ అంశాల్లో పూర్తి నిపుణత సాధించొచ్చునని రోబోటిక్ నిపుణులు చెబుతున్నారు.

-లకిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ప్రిన్సిపల్

నిపుణత సాధిస్తారు

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు రోబోటిక్స్, కృత్రిమమేథ ఎఐ, ఎంఐ వంటి టెక్నాలజీలను నేర్పిస్తే భవిష్యత్తులో వారు ఎంచుకున్న రంగంలో ఖచ్చితంగా నిపుణత సాధిస్తారు. అదే ఇన్నోవేషన్ రోబోటిక్స్ ప్రత్యేకత. ఇప్పుడు ప్రపంచం ఈ సెన్సార్ టెక్నాలజీపైనే ఆధారపడి నడుస్తోంది. ఇలాంటి ఇన్నోవేషన్ టెక్నాలజీని విద్యార్థులకు అందించే ప్రయత్నం చేస్తున్నాం. కంప్యూటర్ చిప్‌లు, ప్రోగ్రామింగ్‌తో సంబంధం లేకుండా కేవలం ఎలక్ట్రానిక్ బోర్డు ద్వారా రోబోటిక్ యంత్రాలు తయారు చేయొచ్చు. లైట్ డిపెండెంట్ నుంచి వచ్చిన సిగ్నల్‌ను పీసీబీ బోర్డు ద్వారా యాంత్రిక శక్తిగా మార్చి పనిచేసే రెండు రోబోటిక్ యంత్రాలను రూపొందించా.

- దాసరి నరేంద్ర, రోబోటిక్స్ తయారీ నిపుణులు

భవిష్యత్తుకు భరోసా



నేటి పోటీ ప్రపంచంలో ఉన్నతంగా రాణించాలంటే ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థుల్లా మారాల్సిందే. తాము పనిచేస్తున్న రంగంలో వస్తున్న మార్పులను నిరంతరం అధ్యయనం చేయటంతోపాటు వీలైనంత వరకు కొత్త నైపుణ్యాలను పెంచుకోవటానికి ప్రయత్నం చేయాలి. అలా ఉన్నప్పుడే కెరీర్‌లో వేగంగా ఎదుగుదల సాధ్యపడుతుంది. ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి కావాల్సిన నూతన నైపుణ్యాలను అలవర్చుకుంటూ వాటికి నిత్యం పదును పెడుతూనే ఉండాలి. అప్పుడు ఎవరైనా తామెంచుకున్న రంగంలో ఎదుగుదల మొదలవుతుంది.

-రిత్విక, విద్యార్థిని

సెన్సార్ టెక్నాలజీపై అవగాహన

మాకు ఏర్పాటుచేసిన ఈ రోబోటిక్స్ తరగతుల ద్వారా సెన్సార్ టెక్నాలజీ ఏ విధంగా పనిచేస్తుందనేది చాలా చక్కగా అర్థమైంది. విద్యుత్ బోర్డును ఉపయోగించి వివిధ రకాల కరెంట్ వైర్లను ఉపయోగించటం ద్వారా సెన్సార్ టెక్నాలజీతో ఆపరేటింగ్ చేసే విధానం తెలుసుకున్నాం. రోబోలు ఏ విధంగా తయారుచేస్తారనేది బాగా అర్థమైంది.

-ఆరాధ్యశ్రీ

ఆపరేటింగ్ విధానం తెలిసింది

రిమోట్ టెక్నాలజీ, సెన్సార్ వ్యవస్థలు గురించి బాగా తెలుసుకున్నాం. సొంతంగా రోబో తయారుచేయటానికి అవసరమైన పరిజ్ఞానం తెలిసింది. రాబోయే తరగతుల్లో మరింత పరిణితి సాధించి చిట్టి రోబోలు తయారుచేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతాం.

-ఆదిత్యవర్మ, విద్యార్థి

ఆస్కార్ బరిలో 'లాపతా లేడీస్'

బాలీవుడ్ దర్శకురాలు కిరణ్‌రావు దర్శకత్వంలో వచ్చిన 'లాపతా లేడీస్' 2025 ఆస్కార్‌కు మనదేశం నుంచి ఎంపికైంది. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ విషయాన్ని తెలిపింది. స్పర్శ్ శ్రీవాత్సవ, నితాన్షి గోయెల్, ప్రతిభ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మన దేశం తరపున ఈ సినిమా ఆస్కార్‌కు కచ్చితంగా ఎంపికవుతుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కిరణ్‌రావు ధీమా వ్యక్తంచేశారు. '2025లో ఆస్కార్ అవార్డుల్లో భారత్ తరపున అధికారిక ప్రవేశానికి 'లాపతా లేడీస్' అర్హత సాధిస్తుందని నాకు పూర్తి నమ్మకముంది. ఈ సినిమా ఆస్కార్ వేదికపై మన దేశానికి ప్రాతినిధ్యం వహించాలనేది నాతో పాటు మా యూనిట్ అందరి కోరిక' అని కిరణ్‌రావు ఇంటర్వ్యూలో చెప్పారు. 2001 కాలపు చిత్రకథ ఇది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు నవ వధువులు రైలు ప్రయాణంలో అనుకోకుండా తారుమారైన సంఘటన ఇతివృత్తంగా 'లాపతా లేడీస్'ని తెరకెక్కించారు. ఆమిర్ ఖాన్ నిర్మించారు. ప్రతిష్టాత్మక టోరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేడుకలో గతేడాది ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సుప్రీంకోర్టు 75 ఏళ్ల వేడుకలో భాగంగా.. అడ్మినిస్ట్రేటివ్ భవనంలోని సి-బ్లాక్‌లో గల ఆడిటోరియంలో ఈ చిత్రాన్ని ప్రదర్శించడం విశేషం. అలాగే 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్ (ఐఎఫ్ఎఫ్ఎం)' అవార్డుల్లోనూ లాపతా లేడీస్ క్రిటిక్స్ ఛాయిస్ విభాగంలో బెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది.

సెన్సేషన్ కావడం కోసమే..

కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా 'పుష్ప' నిర్మాతల్లో ఒకరైన రవిశంకర్ స్పందించారు. జానీమాస్టర్ వ్యవహారంలో అల్లు అర్జున్, సుకుమార్ పేర్లు వినిపిస్తున్నాయి. దానిపై ఆయన మాట్లాడారు. 'సెన్సేషన్ కావడం కోసం కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నాయని తెలిపారు. 'పుష్ప 2' మొదలైనప్పుడే అడిషనల్ కొరియోగ్రాఫర్‌గా ఆమెను తీసుకున్నాం. సినిమాలోని అన్ని పాటలకు ఆమె వర్క్ చేస్తారు. ఇంకా రెండు పాటలు బ్యాలెన్స్ ఉన్నాయి. అక్టోబర్ 15 తర్వాత ఆ పాటల చిత్రీకరణకు ప్లాన్ చేస్తున్నాం. ఐదారు నెలల క్రితం మేము రిలీజ్ చేసిన లిరికల్ వీడియోలోనూ ఆమె పేరు ఉంది. సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ ఉంది. జానీ మాస్టర్‌తో వర్క్ చేయాలనుకున్నాం. ఇంతలో ఇది జరిగింది. విషెస్ చెబితే స్పందించడం తప్ప హీరోకు ఏమీ తెలియదు. ప్రధాన మీడియా ఇలాంటి వార్తలు ఏమీ రాయడం లేదు. కానీ, కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ సెన్సేషన్ కావడం కోసం ఇష్టం వచ్చినవి రాస్తున్నారు. ఇదంతా కొంతమంది చేసే అలజడి మాత్రమే. వారిద్దరి మధ్య జానీ మాస్టర్, లేడీ కొరియోగ్రాఫర్ మధ్య ఎలాంటి గొడవలు ఉన్నా అది వారి వ్యక్తిగతం.. దానిపై మనం కామెంట్ చేయకూడదు' అని తెలిపారు.

'కిలాడీ కుర్రోళ్లు'లో కృష్ణ



సీనియర్ కమెడియన్ గౌతంరాజు తనయుడు కృష్ణ హీరోగా 'కిలాడీ కుర్రోళ్లు' తెరకెక్కనుంది. ఈ మూవీకి సంబంధించిన షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తయినట్లుగా సమాచారం. కృష్ణ మరో నాలుగైదు సినిమాలకు సైతం కాల్షీట్లు ఇచ్చినట్లుగా ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. ఓ పెద్ద హీరో సినిమాలో కూడా స్పెషల్‌రోల్‌లో నటిస్తున్నట్లుగా సమాచారం.



మార్చి 28న 'హరిహర వీరమల్లు'

ఏపీ డిప్యూటీ సీఎం, పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' షూటింగ్ విజయవాడలో సోమవారం నుండి తిరిగి ప్రారంభమైంది. తాజాగా ఈ సినిమా విడుదలతేదీని చిత్రబృందం ప్రకటించింది. 2025 మార్చి 28న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్ : స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.

'దేవర' ఈవెంట్ రద్దుకు చింతిస్తున్నాం : శ్రేయాస్ సంస్థ

'దేవర' ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు కావటంతో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు చాలా నిరుత్సాహం చెందారు. హీరో జూనియర్ ఎన్టీఆర్ కూడా అభిమానులకు క్షమాపణలు తెలిపారు. శ్రేయాస్ సంస్థే కారణమంటూ నిర్వాహకులపై అభిమానులు ఆగ్రహం వ్యక్తంచేయటంతో ఆ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఎన్టీఆర్ పట్ల మీ అందరికీ ఉన్న అపారమైన అభిమానం, ప్రేమను మేము అర్థం చేసుకున్నాం. ఈవెంట్ రద్దు కావటంతో మీలో చాలామంది ఎంత నిరుత్సాహానికి లోనయ్యారు. దానిని తెలుసుకుని బరువెక్కిన హృదయంతో ఈ నోట్‌ను విడుదల చేస్తున్నాం. దయచేసి అక్కడి పరిస్థితిని అర్థం చేసుకుని మీకు జరిగిన అసౌకర్యానికి మా నుంచి క్షమాపణలు కోరుతున్నాం' అంటూ పేర్కొన్నారు. 'దేవర'ఈవెంట్ రద్దయిన తర్వాత జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ ఒక వీడియో ద్వారా అభిమానులనుద్దేశించి మాట్లాడారు. ఈనెల 27న సినిమా విడుదల కానుంది. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు.

ఒలింపియాడ్ టైటిల్‌తో మహిళలజట్టు

ఒలింపియాడ్ టైటిల్‌తో గుకేశ్, అర్జున్

చెస్ విజేతలకు జేజేలు

పురుషుల, మహిళల విభాగాల్లో స్వర్ణాలతో నయా చరిత్ర

బుడాపెస్ట్(హంగేరీ): హంగేరిలోని బుడాపెస్ట్ వేదికగా జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఓపెన్ విభాగంలో పురుషులు, మహిళల విభాగంలో పసిడి పతకాలు సాధించి ఈ చరిత్రను సృష్టించింది. తొలుత ఓపెన్ విభాగంలో స్వర్ణం సాధించిన బాలుర జట్టు.. ఆ తర్వాత కాసేపటికే మహిళల జట్టు కూడా బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. చెస్ ఒలింపియాడ్ ఓపెన్ విభాగం చివరి రౌండ్ అయిన 11 రౌండ్ భారత పురుషుల జట్టు 2.5-1.0 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. స్లొవేనియాతో జరిగిన ఈ రౌండ్‌లో గ్రాండ్‌మాస్టర్ గుకేశ్ దొమ్మరాజు టాప్ ర్యాంక్ ఆటగాడైన ఫాబియానో కరువానాను ఓడించి తొలి సంచలనానికి తెరలేపాడు. ఆ తర్వాత అర్జున్ ఎరిగైసీ.. లీనియర్ డోమింగ్యూజ్‌ను ఓడించడంతో మూడో గేమ్ ఫలితంతో నిమిత్తం లేకుండానే భారత్‌కు స్వర్ణం ఖాయమైంది. ఆ తర్వాత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద కూడా అంటన్ డెమ్చెంకోపై విజయంతో ముగించాడు. దీంతో ఒలింపియాడ్ చరిత్రలో భారత్ తొలిసారి స్వర్ణ పతకం సాధించింది. ఇక భారత మహిళల జట్టు 11వ రౌండ్‌లో 3.5-0.5 పాయింట్ల తేడాతో అజర్‌బైజాన్‌పై గెలుపొందింది. ఈ రౌండ్‌లో డి.హారిక, దివ్య దేశ్‌ముఖ్ తమ తమ గేమ్‌లలో ప్రత్యర్థిని ఓడించారు. ఆర్.వైశాలి మాత్రం డ్రాగా ముగించింది. అయితే వంతిక అగర్వాల్ అద్భుతమైన విజయాన్ని సాధించడంతో మహిళల జట్టు కూడా స్వర్ణ పతకాన్ని ఖాయం చేసుకుంది. దీంతో ఒకే రోజు భారత్ ఖాతాలో రెండు స్వర్ణ పతకాలు వచ్చి చేరాయి. పురుషుల విభాగంలో అమెరికా(17పాయింట్లు), ఉజ్బెకిస్తాన్(17), మహిళల విభాగంలో కజకిస్తాన్(18), అమెరికా(17) వరుసగా రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాయి.

ఈ టోర్నమెంట్‌లో గుకేశ్ 10గేముల్లో 8 విజయాలు, 2 డ్రాలతో ముగించగా.. యువ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద 10గేముల్లో 3విజయాలు, 6డ్రాలతో నమోదు సత్తా చాటాడు. మరో గేమ్‌లో ఓటమిపాలయ్యాడు. ఇక విదిత్(మహారాష్ట్ర) 10గేముల్లో 5విజయాలు, 5డ్రాలుతో ముగించాడు. ఇక మహిళల విభాగంలో ద్రోణవల్లి హారిక, వైశాలి(తమిళనాడు), దివ్య దేశ్‌ముఖ్(మహారాష్ట్ర), వంతిక అగర్వాల్(యుపి), తానియా సచ్‌దేవ్(ఢిల్లీ) భారత్ బలీయంగా టోర్నీలో అడుగుపెట్టింది. వీరిలో దివ్య, వంతిక, తానియ ఒక్క గేమ్‌నూ చేజార్చుకోలేదు. ఓటమి ఎరుగక 8విజయాలు 3 డ్రాలతో సత్తా చాటారు. ఇక తానియా 5గేముల్లో 2విజయాలు, 3 డ్రాలు, ప్రజ్ఞానంద సోదరి వైశాలి 4విజయాలు, 4డ్రాలు, 2 ఓటమిలతో సత్తా చాటింది.

2014, 2022లో భారత పురుషుల జట్టు, 2022లో మహిళలజట్టు (కాంస్యం) చివరిసారిగా పతకాలను మాత్రమే సాధించగలిగాయి. 2020లో కరోనా దృష్ట్యా కంప్యూటర్లతో నిర్వహించగా.. భారత పురుషుల జట్టు రష్యాతో ఉమ్మడిగా స్వర్ణ పతకం చేజిక్కించుకోగా.. 2021లో చైనాతో కలిసి ఉమ్మడిగా కాంస్య పతకం నెగ్గింది. ఇది పర్చువల్‌గా నిర్వహించడంతో అధికారికంగా రికార్డుల్లోకెక్కలేదు.

దక్షిణాఫ్రికాకు ఊరట

మూడో వన్డేలో ఆఫ్ఘనిస్తాన్‌పై గెలుపు
సిరీస్ 2-1తో ఆఫ్ఘనిస్తాన్ కైవసం

దుబాయ్: ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మూడో, చివరి వన్డేలో దక్షిణాఫ్రికా జట్టుకు ఊరట లభించింది. తొలి రెండు వన్డేల్లో ఓడి ఇప్పటికే సిరీస్‌ను చేజార్చుకున్న దక్షిణాఫ్రికా జట్టు.. ఆదివారం జరిగిన చివరి వన్డేలో ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆఫ్ఘనిస్తాన్ నిర్దేశించిన 170పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా జట్టు కేవలం 33 ఓవర్లలోనే ఛేదించింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్(69నాటౌట్) రాణించడంతో ఆ జట్టు 3వికెట్ల నష్టానికి 170పరుగులు చేసింది. తొలి వన్డేలో 106, రెండో వన్డేలో 134పరుగులకే ఆలౌటై సిరీస్ చేజార్చుకున్న మార్‌క్రమ్ సేన.. ఈ వన్డేలో సమిష్టిగా రాణించింది. ఈ వన్డేలో ఆఫ్ఘనిస్తాన్ ఓపెనర్ గుర్బాజ్(89), గంజాఫర్(31) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించగా.. మిగతా బ్యాటర్లు నిరాశపరిచారు. దక్షిణాఫ్రికా బౌలర్లు ఎన్గిడి, పేటర్, ఫెల్హ్యూలియోలకు రెండేసి, ఫోర్ట్యూన్‌కు ఒక వికెట్ దక్కాయి. అనంతరం దక్షిణాఫ్రికా ఓపెనర్లు జజాయ్(26), కెప్టెన్ బవుమా(22), హెండ్రిక్స్(18) నిరాశపరిచినా.. కెప్టెన్ మార్‌క్రమ్(69), స్టబ్స్(26) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లు ఫజన్‌ఫర్, నబి, ఫరీద్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ గుర్బాజ్‌కు లభించాయి. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆఫ్ఘనిస్తాన్ 2-1తో చేజిక్కించుకుంది.

తొలిటెస్ట్‌లో శ్రీలంకదే!

న్యూజిలాండ్‌పై 63పరుగుల తేడాతో గెలుపు

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జయసూరియ

గాలే: న్యూజిలాండ్‌తో జరిగిన తొలిటెస్ట్‌లో ఆతిథ్య శ్రీలంక జట్టు సంచలన విజయం నమోదు చేసుకుంది. 264పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో న్యూజిలాండ్‌ను 211పరుగులకు పరిమితం చేసింది. న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ రవీంద్ర(92), బ్లండెల్(30), విలియమ్సన్(30) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూరియకు ఐదు, రమేశ్ మెండీస్‌కు మూడు, ఫెర్నాండో, ధనుంజయకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ప్రభాత్ జయసూరియకు లభించగా.. రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో శ్రీలంక జట్టు 1-0 ఆధిక్యతలో నిలిచింది. రెండో, చివరి టెస్ట్ 26నుంచి జరగనుంది.

స్కోర్లు(సంక్షిప్తంగా)...
శ్రీలంక : 305, 309
న్యూజిలాండ్ : 340, 211

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68